ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 21, జూన్ 2026 16 పేజీలు



# వానాకాలం.. కలిసొచ్చేనా?



- వర్షాభావ హెచ్చరికలతో అన్నదాత ఆందోళన
- పెరిగిన పెట్టుబడి తో తప్పని కష్టాలు
- ఏడు రకాల వరి వంగడాలకే బోనస్
- సన్నాల సాగుపై ఆంక్షలతో రైతన్న అసంతృప్తి
- పూర్తిస్థాయిలో చెల్లించని బోనస్
- రెండు ఎకరాలకే పరిమితమైన రైతు భరోసా
- వర్షాలు కురవాలని వరుణ దేవుడిని వేడుకుంటున్న అన్నదాత

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** వానాకాలం వ్యవసాయ పనులకు అన్నదాత శ్రీకారం చుట్టారు. రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వానాకాలం కలిసి వస్తుందా అనే సందేహం రైతుల నుండి వ్యక్తం అవుతుంది. వర్షాకాలంలో వర్షాపాతం తక్కువగానే నమోదు అవుతుందని, వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని చేస్తున్న హెచ్చరికల నేపథ్యంలో అన్నదాత ఆందోళన చెందుతున్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే పంటలు దెబ్బతిని పెట్టిన పెట్టుబడి పూడక నష్టపోతామని ఆవేదన చెందుతున్నారు. అన్నదాత ఆలోచనలో పడ్డాడు. వాతావరణ శాఖ అధికారులు కూడా ఈ సంవత్సరం వర్షాలు తక్కువగానే ఉంటాయని పేర్కొనడంతో పంటల సాగు ముందుకు సాగేదెలా అని వాపోతున్నారు. అసలే ఈసారి పెట్టుబడులు పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలు, కాంప్లెక్స్ ఎరువుల ధరలు విపరీతంగా పెరగడంతో అన్నదాతపై భారం పడింది. తద్వారా పెట్టుబడి పెరుగుతుంది. దీనికి తోడు వర్షాభావ పరిస్థితులు ఏర్పడతాయని వాతావరణ శాఖ అధికారులు సూచించడంతో అన్నదాత కు పాలుపోని పరిస్థితి నెలకొంది.

పంటలు దెబ్బతిని పెట్టిన పెట్టుబడి పూడక నష్టపోతామా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు భరోసా కూడా ప్రభుత్వము రెండు ఎకరాలకే పరిమితం చేసింది. ఈ వానాకాలం రైతు భరోసా పైకం ఈనెల 30 నుంచి రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలో సన్న, చిన్న కారు రైతులకు మాత్రమే ప్రయోజనం కలగనుంది. మిగిలిన రైతులకు ప్రభుత్వము మొండి చేయి చూపక తప్పదు. రైతు భరోసాను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులు విమర్శిస్తున్నారు. దీంతో సొంతంగా పెట్టుబడులు పెట్టుకుని వ్యవసాయ పనులు చేపడుతున్నారు. ఎల్ నినో ప్రభావము తెలంగాణ రాష్ట్రంపై తీవ్రంగా చూపనున్న నేపథ్యంలో వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడనున్న

2వ పేజీలో...

# ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచాలి

- రూ.8,914 కోట్ల జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణ
- బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, జూన్ 20 ప్రభాతవార్త**

జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును మరింత పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నాలుగో త్రైమాసిక జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశం శనివారం ఐడీఓసీ కార్యాలయం లోని సమావేశ మందిరంలో నిర్వహించ బడింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ అంకిత్ అధ్యక్షత వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ లీడ్ బ్యాంక్ మేనేజర్, నాబార్డ్ ప్రతినిధులు, వివిధ వాణిజ్య బ్యాంకులు, గ్రామీణ బ్యాంకుల అధికారులు, సంబంధిత




2వ పేజీలో...

# 30న చింతకానిలో సీఎం సభకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- మూడురోజుల పాటు నిర్వహించే రైతు మేళా ను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి
- 150 స్టాల్స్ ద్వారా ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు
- మధిర నియోజకవర్గంలో రైతు మేళా, ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, జూన్ 20, ప్రభాతవార్త**

చింతకాని మండలంలో ఈనెల 28, 29, 30 తేదీల్లో రైతుమేళా నిర్వహించనున్నట్లు, అట్టి రైతు మేళా లో ఈ నెల 30 న ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నే సభ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మూడురోజుల పాటు నిర్వహించే రైతు మేళా, ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. రైతు మేళా విజయవంతానికి పకడ్బందీ ప్రణాళిక, సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో కార్యచరణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ.. ఈనెల 28, 29, 30 తేదీల్లో మధిర నియోజకవర్గం చింతకాని మండలంలో రైతు మేళా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 150 స్టాల్స్ ఏర్పాటు చేసే ఈమేళాకు జిల్లా నుండి రైతులు హాజరయ్యేలా చర్యలు

2వ పేజీలో...



## వానాకాలం కలిసొచ్చేనా

### మొదటి పేజీ తరువాయి..

తొందరపడి రైతులు విత్తనాలను నాటవద్దని ప్రభుత్వము వ్యవసాయ శాఖ అధికారులకు సూచనలు చేసింది. దీంతో అధికారులు రైతులకు తెలియజేస్తున్నారు. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కాలం కలిసి రాకపోతే పరిస్థితి ఏంటని దిగులు చెందుతున్నారు. సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న బోనస్ ఈ ఏడాది ఏడు రకాల కు మాత్రమే చెల్లించాలని నిర్ణయించింది. విషయాన్ని మంత్రులు స్పష్టం చేశారు. బిపిటి 5204, ఆర్ ఎన్ ఆర్15048, హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్, కేఎన్ఎమ్1638, డబ్ల్యూ జి ఎల్44, కే ఎన్ ఎం7715 ఏడు రకాల సన్నాలకు మాత్రమే బోనస్ వర్తించనుంది. మిగిలిన రకాలకు బోనస్ ఇచ్చేది లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో రైతులు పెదవి విరుస్తున్నారు. రాష్ట్రంలో 83 శాతం మంది రైతులు పైన పేర్కొన్న ఏడు రకాల సన్నాల ను మాత్రమే పండిస్తున్నారని మంత్రులు పేర్కొనడంతో మార్కెట్ డిమాండ్, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకున్నారు. ఏడు రకాలను పండిస్తే ప్రభుత్వము కొనుగోలు చేయకపోయినప్పటికీ రైతులు నేరుగా మార్కెట్లో అమ్ముకోవచ్చు. యూరియా కొరత కూడా ఈ వానాకాలం రైతులను వేధించే అవకాశం ఉంది. ప్రభుత్వం మాత్రం యూరియా పక్కదారి పట్టకుండా యాప్ ద్వారా రైతులకు సక్రమంగా సరఫరా చేస్తామని ప్రకటించింది. యాప్ ద్వారా రైతులు యూరియా పొందుతున్నారు. యూరియా కొరత లేకుండా చూస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రానికి సరిపడా యూరియా అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఇది ఇలా ఉండగా యాసంగి సన్నధాన్యానికి చెల్లించాల్సిన బోనస్ రూ. 700 కోట్లు రాష్ట్రంలో ఇప్పటికీ బకాయి ఉంది. బోనస్ చెల్లించాలని సన్నాలు సాగుచేసిన రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ మాత్రం ఈ విషయంలో పూర్తిస్థాయి బోనస్ చెల్లించడంలో జాప్యం చేస్తుంది. దీంతో రైతులు సన్నాల సాగు పట్ల ఆసక్తి చూపడం లేదు. గత యాసంగిలో పూర్తిస్థాయి రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయలేదు. ఈనెల 30 నుంచి వానాకాలం రైతు భరోసా పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రైతులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. రైతు భరోసా పథకం భవిష్యత్తులో ముందుకు సాగుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారనుంది. రైతు బీమా డబ్బు అందక ఎన్నో కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. 202526 సంవత్సరానికి గాను రైతు బీమా ప్రీమియం కింద ఎల్ఐసి కి చెల్లించాల్సిన పూర్తిస్థాయి నిధులు చెల్లించలేదు. రైతు బీమా ను ఎల్ఐసి నేటికీ విడుదల చేయలేదు. మృతి చెందిన రైతు కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించలేదు. రెండు ఎకరాలకే పరిమితం చేసిన రైతు భరోసా పథకానికి ప్రభుత్వం త్వరలోనే మంగళం పాడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న రైతాంగం వానాకాలం సీజన్ కలిసి వస్తుందా అనేది కాలం నిర్ణయించాల్సిందే. వాతావరణ శాఖ చెప్పిన ప్రకారం జూన్ 4 నుంచి 18 వ తేదీ వరకు వర్షపాతం లో 41 శాతం లోటు కనిపించిందని ప్రకటించింది. 72.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావలసి ఉండగా 42.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని వాతావరణ శాఖ పేర్కొంది. రుతుపవనాలు బలంగా, వేగంగా ముందుకు కదల పోవడానికి దోహదపడే విస్తృతస్థాయి వర్షపాతం అనుకూల పరిస్థితులు పూర్తిస్థాయిలో లేవు. దీంతో రుతుపవనాలు మహారాష్ట్ర అంతట విస్తరించకుండా అక్కడే ఆగిపోయాయి. ఈ క్రమంలో దక్షిణ భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకు రుతుపవనాల విస్తరణ ఆలస్యం అవుతుంది. అరేబియా సముద్రం నుంచి తేమగాలులు తక్కువ స్థాయిలో రావడంతో ఋతుపవనాల విస్తరణ వేగం తగ్గింది. తేమ తగ్గడంతో వర్షపాతం తగ్గుతుంది. ఇన్ని ప్రతికూల పరిస్థితుల్లో వానాకాలం సాగు ముందుకు సాగేనా అనే సందేహం రైతుల నుండి వ్యక్తం అవుతుంది. వర్షాలు కురవాలని వరుణదేవుడిని ప్రార్థిస్తున్నారు. పూజలు చేస్తున్నారు. రాత్రి సమయాల్లో వర్షం కురుస్తుంది. ఉదయం వేళల్లో ఎండ దంచి కొడుతుంది. ఉబ్బతో జనం అల్లాడుతున్నారు. విచిత్రమైన వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో అన్నదాత అవస్థలు పడుతున్నారు. వరుణ దేవుడు కరుణించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## 30న చింతకానిలో సీఎం సభ

## కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

### మొదటి పేజీ తరువాయి..

తీసుకోవాలని తెలిపారు.

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని వ్యవసాయాన్ని పండుగలా మార్చుకోవాలని, ఈ అవకాశాన్ని అన్న దాతలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. శాస్త్రవేత్తలు రైతు మేళాలో పాల్గొననున్నందున వారికి బస, రవాణా ఏర్పాట్లు చేయాలన్నారు. రైతు మేళాకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ శ్రీరామ్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. పురందర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, పిడి మెప్మా, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెత్త రహిత వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## 21వవార్డు కౌన్సిలర్ సుద మల్ల రమేష్

*పరకాల జూన్ 20 (ప్రభాత వార్త )*



పరకాల పురపాలక సంఘం 21వ వార్డు లో పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యం ఇస్తూ స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో వార్డు కౌన్సిలర్ సుదమల్ల రమేష్ స్వయంగా రంగంలోకి దిగి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించడం విశేషం.ప్రతి రోజు వార్డు లో జరుగుతున్న శుభ్రత కార్యక్రమాలను దగ్గరుండి పరిశీలిస్తూ, చెత్త సేకరణ, కాలువల శుభ్రత, వీధుల పరిశుభ్రత వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని, వార్డును పూర్తిగా పరిశుభ్రంగా ఉంచడం తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల వార్డులో ఆరోగ్యకరమైన వాతావరణంనెలకొంటుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమని, ఇదే దిశగా తాము నిరంతరం కృషి చేస్తామని కౌన్సిలర్ తెలిపారు. పరకాల మున్సిపాలిటీ 21వ వార్డు లో కొనసాగుతున్న పారిశుధ్య చర్యలు ఇతర వార్డులకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా వాడు కౌన్సిలర్ రమేష్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. తడి చెత్తను పచ్చ బుట్టలో, పొడి చెత్తను నీలం బుట్టలో వేయడం ద్వారా వ్యర్థాల నిర్వహణ సులభతరం అవుతుందని చెప్పారు.చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. పరిశుభ్రమైన పట్టణ నిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఆరోగ్యకరమైన సమాజం కోసం అందరూ పరిశుభ్రత పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ గంజి వెంకటరెడ్డి, జవాన్ కిషోర్, వార్డ్ ప్రజలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖిలా వరంగల్‌లో యోగా దినోత్సవ వేడుకల నిర్వహణ

*ఖిలా వరంగల్ జూన్20 (ప్రభాతవార్త)*

వరంగల్ జిల్లా ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో “ఆరోగ్యవంతమైన వృద్ధాప్యం“ అనే నినాదంతో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ



వేడుకలను ఆదివారం ఖిలా వరంగల్ శిల్పాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఆదివారంఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్,ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, విద్యార్థులు,వివిధ శాఖల సిబ్బంది,యోగా సాధకులు పాల్గొననున్నారు.జిల్లాకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో హాజరై యోగా సాధనలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.

## ప్రజలే సమస్యను పరిష్కరించు కుంటున్నారు

### సమిష్టి కృషితో ఫలితాలు రాబట్టుకుంటున్న ప్రజలు

### ప్రజా ప్రతినిధులు లేకపోయినా అధికారుల సేవలు భేష్

*వరంగల్ జూన్ 20 (ప్రభాతవార్త)*

ఒక వ్యక్తి ఆలోచన నలుగురికి మార్గ దర్శనం కాగలదు. నలుగురి సమిష్టి కృషి మరో కార్యం విజయం సాధించ గలదు. అలాంటి సంఘటనే గ్రేటర్ వరంగల్ మహానగరం 33వ డివిజన్ పరిధిలో చోటు చేసుకుంది. ప్రజలకు ఉపయోగ కరమైన నిత్యం నీటిని అందించే పబ్లిక్ బోరింగ్ సుమారు రెండు నెలలుగా చెడిపోయింది. స్థానికుడు మెంగని నరేష్ అనే సామాజిక వ్యక్తి



ఆలోచనతో ఏర్పాటు చేసుకున్న సామాజిక మాధ్యమంలో భాగ్యశ్రీ అనే కాలనీ మహిళ చేసిన పోస్ట్ ద్వారా విబిఆర్ హాస్పిటల్ సమీపంలో చెడిపోయిన బోరింగ్ సమస్య వెలుగులోకి వచ్చింది. ఈ కారణంగా బాగు చేయడానికి వచ్చిన కాంట్రాక్టర్ కు పని చేయడానికి మనుషులు అందుబాటులో లేకుండా పోయింది. స్థానిక కాలనీ వాసులే స్వయంగా బోరింగ్ బాగు చేయడానికి సహకరించారు. ఏదైతేనేం ఎవరైతేనేం బోరింగ్ మరమ్మత్తు కావడంతో స్థానికులకు ఉపయోగంలోకి వచ్చింది. అసలే ఎండాకాలం నీటి నిలువలు తగ్గి పోయాయి. కార్పొరేషన్ నుండి వచ్చే నీరు సైతం కొలమాన భద్దంగా అందుబాటులోకి వస్తున్నాయి. సమస్య చిన్నదే పరిష్కారం చిన్నదే పాలకులు లేని సమయంలో ఇలాంటి సంఘటనలు పెద్ద పెద్ద సమస్యలకు మార్గ దర్శనం కాగలవన్నదీ జగమెరిగిన సత్యం. మొత్తానికి బల్దియా అధికారుల సహకారం కాలనీవాసుల కృషి ఈ సమస్య పరిష్కారం కావడం డివిజన్ ప్రజల మన్ననలను అందుకోవడం హర్షించదగ్గ విషయం.

## ప్రైస్ అండ్ గ్లోరీలో యోగా దినోత్సవ వేడుకలు.

*ధర్మసాగర్ జూన్ 20 (ప్రభాతవార్త):*

ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రైస్ అండ్ గ్లోరీ స్కూల్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముందస్తుగా వేడుకలు నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాదె బాల ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యోగ శిక్షకుడు పొలుమారి ప్రపుల్ల కుమార్ విద్యార్థులతో సూర్య నమస్కారాలు,యోగాసనాలు చేయించి యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా బాల ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ శారీరక,మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరమని,ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు డేవిడ్,ఆశాజ్యోతి,రజిత,జ్యోతి,వాసవి,మోనిక,సుమాంజలి పాల్గొన్నారు.



# పినపాక యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యాదమకంటి సుధాకర్ రెడ్డి నియామకం

- రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీల్ అహ్మద్ యూత్ ,ప్రెసిడెంట్ జక్కిడి శివ చరణ్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న ఎడమ కంటి సుధాకర్ రెడ్డి



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జి ఖలీద్ అహ్మద్, రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గానికి నూతన నియామకం చేపట్టారు. పినపాక అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యడమమకంటి సుధాకర్ రెడ్డిని తక్షణమే అమల్లోకి వచ్చేలా నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. యూత్ కాంగ్రెస్ బలోపేతానికి, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని నూతనంగా నియమితులైన సుధాకర్ రెడ్డికి రాష్ట్ర నాయకత్వం సూచించింది. నాయకుల స్ఫూర్తిదాయక నాయకత్వంలో యువజన కాంగ్రెస్‌ను పటిష్టం చేసేందుకు కృషి చేయాలని ఆకాంక్షి ంచారు.

- శక్తివంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా
- యువతను పార్టీలో క్రియాశీలకం చేసేందుకు కృషి చేస్తా
- ఎడమ కంటి సుధాకర్ రెడ్డి

తన మీద నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతను తన శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ గానూతనంగా నియమితులైన ఎడమ కంటి సుధాకర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు యువత ను పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. తనకు ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులకు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉమ్మడి జిల్లా మంత్రులకు స్థానిక ఎమ్మెల్యేకు తన అభివృద్ధికి తన ఎదుగుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.




## కాంగ్రెస్ పాలనలో రైతులకు వెన్నుపోటు

- చివరి గింజ కొనకపోతే జంగ్ సైరన్
- బిఆర్ఎస్ హెచ్చరిక

సారపాక, ప్రభాతవార్త:




దేశానికే వెన్నుముకగా ఎదిగిన తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో చేసింది ఏమీ లేదని బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే, రేగా కాంతారావు ఆదేశాల మేరకు సారపాక బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సారపాక లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తెలంగాణ ప్రజలకు రైతులకు ఎన్నో హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే అధికార అహంతో తెలంగాణ ప్రజలను రైతులను అన్ని విధాలుగా మోసం చేసిందంటూ మండిపడ్డారు.పదేళ్లపాటు పండుగలా మారిన వ్యవసాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో దండుగలా మార్చే కుట్ర చేస్తున్నాడు ఈ ముఖ్యమంత్రి" అని వారు ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతుబంధును 15 వేలకు పెంచుతామని, అన్ని పంటలు చివరి గింజ వరకూ కొని 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని అబద్ధపు హామీలిచ్చారని విమర్శించారు. 24 గంటల ఉచిత విద్యుత్ కు ఉరి వేయడానికి రైతుడిస్కంలను తెరపైకి తెచ్చారు. రైతు బీమాకు కనీసం ప్రీమియం కూడా చెల్లించకుండా 7600 మంది కుటుంబాలకు మొండిచెయ్యి చూపారు. పదేళ్లపాటు లేని యూరియా కొరతను సృష్టించి రైతులను వేధించారు. ఇన్ని కష్టాలు పడి పండించిన పంటను 60 రోజులపాటు కొనకుండా వేధించడంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ఆత్మహత్య చేసుకునే దుస్థితి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. ప్రభుత్వ అసమర్థత వల్ల ఇప్పటికే వెయ్యి మంది రైతుల వరకూ ఆత్మహత్య చేసుకున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.40 రకాలకున్నా బోనస్ ను కేవలం 7 రకాలకే కుదించి, తక్కువ దిగుబడి వచ్చే రకాలకే పరిమితం చేసి రైతులను దగా చేశారని ఆరోపించారు. 40 రకాల వడ్లకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ సారథ్యంలో ఖనీళ్లు, నిధులు, నియామకాలుఖి నినాదంతో రైతే కేంద్రంగా పాలన సాగిందని గుర్తుచేశారు. మిషన్ కాకతీయ ద్వారా 45 వేల చెరువులు, కాళేశ్వరం ప్రాజెక్టుతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించారన్నారు. దేశంలోనే తొలిసారిగా రైతుబంధు పేరిట 11 విడతల్లో 72 వేల కోట్లు, రుణమాఫీకి 29 వేల కోట్లు, రైతు బీమాకు 6800 కోట్లు కలిపి లక్ష కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో నేరుగా జమచేశారని తెలిపారు. స్వతంత్ర భారతావనిలో తొలిసారి 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దే అని కొనియాడారు.పదేళ్లపాటు వ్యవసాయ విప్లవానికి కేరాఫ్ గా నిలిచిన తెలంగాణను, వ్యవసాయ సంక్షోభానికి చిరునామాగా మార్చే కుట్రలపై బీఆర్ఎస్ ఊరుకోదు అని హెచ్చరించారు. తెలంగాణ రైతులు పండించే ప్రతి పంటను చివరి గింజ వరకూ కొనకపోతే రైతులతో కలిసి బీఆర్ఎస్ మరో ఉద్యమానికి శ్రీకారం చుడుతుంది. 70 లక్షల మంది రైతులు, 4 కోట్ల తెలంగాణ ప్రజలతో కలిసి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జంగ్ సైరన్ మోగిస్తాం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సారపాక బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు సోము లక్షి ్మ చైతన్య రెడ్డి, సారపాక పాలకవర్గ సభ్యులు తిరుపతి ఏసోబు, పినపాక నియోజవర్గ యూత్ నాయకులు చల్లకోటి పూర్ణ, మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బానోత్ శ్రీను, (ఎర్ర శ్రీను) బిఆర్ఎస్ నాయకులు కరి నాగేశ్వరరావు, పంగి సురేష్, సూది పాక ఈశ్వర్, చట్టు ఆంజనేయులు, దాసరి మోహన్ రావు, బెజ్జంకి కనకాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ సర్వేపై రాజకీయ పార్టీలతో సమావేశం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలం లో ఎస్ ఐ ఆర్ ప్రత్యేక ఓటర్ల సవరణ జాబితా లో భాగంగా మండలం లో ఉన్న వివిధ రాజకీయ పార్టీల రాజకీయ ముఖ్య నాయకులు తో బూత్ లెవల్ ఏజెంట్ నియమకాల కొరకు శనివారం దుమ్ముగూడెం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఒక సమావేశం నిర్వహించారు కార్యక్రమం లో తహసీల్దార్ మామిడి అశోక్ కుమార్ మాట్లాడుతూ 2002 2025 ఓటర్ లిస్ట్ సరి చూసి 95 శాతంమాపింగ్ చేసామని ఈ నెల 25 నుండి ఇంటింటికి వెళ్లి సర్వే ఫామ్స్ పంపిణీ చేసి సర్వే నిర్వహించడం జరుగుతుంది అని అందులో డెత్ మరియూ డబల్,మైగ్రేట్ అయిన ఓటర్స్ అలాగే ఓటర్ పేరు ఇంటినెంబర్ సవరణ వంటి అన్నిరకాల సవరణలు చేయడం జరుగుతుంది ఆయన తెలిపారు అలాగే ప్రతి ఓటర్ ఒక కలర్ పాస్ ఫోటో మరియూ ఓటర్ కార్డు ఆధార్ జిరాక్స్ కాపీలు సర్వే కి ఇంటికి వచ్చిన బిఎల్ఓ లకు అందచేయాలనీ వారితో పాటుగా ప్రతి పోలింగ్ స్టేషన్ కు ప్రతి పార్టీ నుండి ఒక బి ఎల్ ఏ ను నియమించడం కోసం మీటింగ్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో మండలం లోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఎంపీడీవో వివేక్ రామ్ నాయబ్ తహసీల్దార్ భరణిబాబు గిర్ధవర్లు జిపిఓ లు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెతికి తీయాలి

- విద్యార్థులకు చదువుతోపాటు కళలు క్రీడల పట్ల మక్కువ పెంచాలి
- భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్





**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు వారికి ఇష్టమైన కళలు క్రీడల పట్ల మక్కువ కలిగించి వారిలో దాగివున్న ప్రతిభా నైపుణ్యాలను ఇప్పటి నుండే వెలికి తీయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు శనివారం దుమ్ముగూడెం మండలంలోని ఆర్లగూడెం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల పరిసరాలు తరగతి గదులు లైబ్రరీ రూము డైనింగ్ హాల్ విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని పిల్లలకు సరఫరా చేసే నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్ అలాగే మండలంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమం ఎలా జరుగుతుందో ఫోన్లో వీడియో ద్వారా ఆయన పరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులకు తమ గ్రామాలకు వెళ్లి తిరిగి పాఠశాలకు వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు వాతావరణం మార్పు వలన అనారోగ్యానికి గురి అయ్యే అవకాశం ఉన్నందున తప్పనిసరిగా విద్యార్థుల యొక్క మానసిక స్థితిగతులను హెచ్‌ఎం మరియు ఉపాధ్యాయులు గమనించి వారికి సకాలంలో వైద్యం చేయించాలని అన్నారు వర్షాకాలంలో విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరిస్తూ ఉంటాయని రాత్రిపూట విద్యార్థులు ఎవరు బయటకు రాకుండా చూడాలని ప్రతిరోజు వంటగది శుభ్రం చేసి మెనూ ప్రకారము విద్యార్థులకు వేడిగా ఉన్న ఆహారాన్ని వడ్డించాలని అన్నారు పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని పాఠశాల చుట్టూ వర్షపు నీరు నిలవకుండా సైడ్ డ్రైన్లు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు అనంతరం చిన్న ఆర్లగూడెం మరియు కొంగ వాగు గుంపు జిపిఎస్ పాఠశాలలను పరిశీలించి పిల్లల చేత ఉద్దీపకం వరకు బుక్ లోని అంశాలను చదివించి సంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ సంవత్సరం ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు మార్పులు చేర్పులు చేయడం జరిగిందని సంబంధిత ఉపాధ్యాయులు ఉద్దీపకం వర్క్ బుక్ లోని పదాలను పిల్లల చేత బోర్డుపై వ్రాయించి వాటి అర్థాలను వారి చేత చెప్పించాలని అలాగే ప్రతిరోజు బోధించే పాఠ్యాంశాలతో పాటు అదనంగా విద్యార్థులకు వారికి ఇష్టమైన వ్యాసరచన క్విజ్ నాటికలు ఏకపాత్రాభినయానికి సంబంధించిన కలల పట్ల అవగాహన కలిగించాలని ఉపాధ్యాయులకు సూచిస్తూ వీటితోపాటు క్రీడలపై కూడా మక్కువ కలిగించాలని అన్నారు సరదాగా పిల్లలతో క్రికెట్ ఆడి దానికి సంబంధించిన మెలకువలు చిన్నారులకు సూచించారుఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సోమశేఖర్ వార్డెన్ లక్ష ్మణరావు ఎస్సీ ఆర్ పి విటల్ జిపిఎస్ పాఠశాల హెచ్‌ఎంలు పాపారావు కన్నారావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో 6 నెలల గర్భిణీ మృతి

- వైద్యుల సలహా పాటించకపోవడంతో గర్భిణి మృతి
- గ్రామంలో విషాదఛాయలు



**చంద్రుగొండ ప్రభాతవార్త :** వైద్యుల మాటలను పెడచెవిన పెట్టి మూర్ఖంగా ఆలోచించడంతో 6నెలల గర్భిణీ మృతి చెందిన దురదృష్టకర సంఘటన మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబసభ్యుల తెలిపిన వివరాల ప్రకారం.. బెండలపాడు గ్రామానికి చెందిన కారం భవాని (30) అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. ఈ క్రమంలో ఆమె గర్భవతి అయింది. వైద్యులు ఆమె అనారోగ్య సమస్యలు కారణంగా మొదటిలోనే పిండాన్ని తొలగించాలని, భర్త, కుటుంబ సభ్యులకు తెలిపారు. వైద్యుల సూచనలను వారు పెడచెవిన పెట్టడంతో 6నెలల గర్భవతిగా ఉన్న భవాని ఇటీవల ఆసుపత్రి పాలైంది. వరంగల్ ఎంజీఎం లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. మృతురాలికి ఆరేళ్ళ బాబు ఉండగా పసిపిల్లాడిని చూస్తూ మహిళలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఈ ఘటన తో గ్రామంలో విషాదకర వాతావరణం నెలకొంది.

# గాలివాన బీభత్సం..

- బాధిత గ్రామాల్లో సర్పంచ్ కుంజా వినోద్ పర్యటన..
- నష్టపోయిన కుటుంబాలకు భరోసా..
- పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి హామీ

ములకలపల్లి, జూన్ 20 ప్రభాతవార్త :
జగన్నాధపురం గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం రాత్రి వీచిన ఈదురు గాలులు, భారీ వర్షం కారణంగా పలు గ్రామాల్లో ఇళ్లు దెబ్బతిన్నాయి. గాలివాన బీభత్సంతో నష్టపోయిన కుటుంబాలను,పరామర్శించేందుకు జగన్నాధపురం సర్పంచ్ కుంజా వినోద్ శనివారం బాధిత గ్రామాల్లో పర్యటించారు.పంచాయతీ పరిధిలోని రేగులగుంట, తోగ్గూడెం, చింతలగుప్ప, నర్సాపురం గ్రామాలను సందర్శించిన సర్పంచ్, దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి బాధిత కుటుంబాలతో మాట్లాడారు. గాలివాన వల్ల జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుని, ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.నర్సాపురం గ్రామానికి చెందిన లగడపాటి భాస్కర్ చేతికి



గాయం అవ్వడంతో ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా భాస్కర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తాను అండగా ఉంటానని తెలిపారు.అనంతరం నర్సాపురం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కుంజా వినోద్, పాఠశాల ఆవరణ పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాలకు త్వరలోనే ప్రహరీ గోడ మంజూరు చేయించి నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సర్పంచ్ తెలిపారు.ఈ పర్యటనలో పంచాయతీ కార్యదర్శి సునేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## రాచన్నగూడెంలో బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన..

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

ములకలపల్లి జూన్ 20 ప్రభాతవార్త :
మండల పరిధిలోని రాచన్నగూడెం గ్రామంలో నాభిశిల బొడ్రాయి, ముత్యాలమ్మ, శ్రీ పోతురాజు స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శనివారం జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి బూర్గంపహాడ్ - అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర తొలి ట్రైకార్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తాటి వెంకటేశ్వర్లును శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన ఆలయ అభివృద్ధి నిమిత్తం తన వంతుగా రూ.10,000/ నగదు విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేసి సేవాభావాన్ని చాటుకున్నారు. అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ముత్యాలమ్మ, శ్రీ పోతురాజు స్వామి వారి దివ్య



ఆశీస్సులతో రాచన్నగూడెం గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఇలాంటి భక్తి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల మధ్య ఐక్యమత్యం, ప్రశాంతత పెరుగుతాయని పేర్కొన్నారు.ఈ మహోత్సవంలో స్థానిక సర్పంచ్ మడకం విజయ, ఉప సర్పంచ్ వగ్గేలా వెంకటేష్, మాజీ సర్పంచ్ బైటి రాజేష్,జగన్నాధపురం సర్పంచ్ వినోద్, సిపిఐఎంఎల్ ప్రజాపందా నాయకులు పోతుగంటి లక్ష్మణ్, మీడియం బాబురావు, వగ్గేల వీరస్వామి, మడకం లక్ష్మణ్, ఊకె శ్రీను, మీడియం శ్రీను, ఊకె పరశురామ్, ఊకె శివ, కోర్స చెందు, కోర్స వెంకటేష్, ఊకె విజయకుమారి, ఊకె సుశీల, మీడియం ఆదిలక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నారంలో వ్యాధినిరోధక టీకాలు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20:
మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్నారం, బెస్తగూడెం గ్రామాల్లో చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వ్యాధినిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా పిహెచ్ఎన్ సత్తెమ్మ ఆశా కార్యకర్తలతో మాట్లాడుతూ గర్భిణులను త్వరగా గుర్తించి, పేర్లు నమోదు చేయాలన్నారు. వారికి సకాలంలో టీకాలు ఇప్పించడంతో పాటు రక్త పరీక్షలు, డాక్టర్ చెకప్‌లు విధిగా చేయించాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ



కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, కృష్ణ, వెంకటలక్ష్మి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## హార్ట్ ఫుల్నెస్ సంస్థ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం

అశ్వాపురం,ప్రభాతవార్త, జూన్ 20:
హార్ట్ ఫుల్ నెస్ సంస్థ, శ్రీ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెలమడుగు, రామచంద్రాపురం, నందిపాక బంజారా పాఠశాలను సందర్శించి నిర్వాహకులు విద్యార్థులతో యోగాసనాలు చేపించి వాటి యొక్క ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, యోగ అధ్యాపకులు పివి రాంబాబు,యానాల నిర్మల, కమటం వరలక్ష్మి,యానాల మల్లారెడ్డి, ఎస్ఎస్పి వాలంటీర్, కమటం అంజయ్య, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు బురెడ్డి స్వాతి, ముండ్రు రామకృష్ణ, మచ్చ నరసింహారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## మణుగూరు ఎంపీడీవోగా శ్రీకాంత్

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20:



మణుగూరు మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శ్రీకాంత్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు మండల పరిషత్ అధికారి వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన ఎంపీడీవో శ్రీకాంత్ మాట్లాడుతూ... మండల పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ, స్థానిక సమస్యల పరిష్కారానికి, మండల సమగ్ర అభివృద్ధికి సిబ్బందితో కలిసి నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు పీహెచ్సీకి ఇద్దరు నర్సింగ్ ఆఫీసర్లు

- "వార్త" దినపత్రిక కథనానికి స్పందించిన డీఎంహెచ్ఓ

జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 20:
"సాధారణ బదిలీల ఎఫెక్ట్... జూలూరుపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు స్టాఫ్ నర్స్ పోస్టులు ఖాళీ".. అనే "వార్త" దినపత్రిక కథనానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ తక్షణమే స్పందించారు. ఉన్నతాధికారులు తీసుకున్న శాఖాపరమైన చర్యల్లో భాగంగా ఇద్దరు నర్సింగ్ ఆఫీసర్లు శనివారం జూలూరుపాడు పీహెచ్సీలో జాయిన్ అయ్యారు. వరంగల్ సీకేఎం మెటర్నటీ హాస్పటల్ నుండి శ్వేత, బోదులబండ, ఖమ్మం పీహెచ్సీ నుండి ఎస్కే జాన్ బీ జూలూరుపాడు ఆసుపత్రిలో నర్సింగ్ ఆఫీసర్లుగా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల వైద్య ఆరోగ్యశాఖలో జరిగిన సాధారణ బదిలీల్లో జూలూరుపాడు ఆసుపత్రిలో పనిచేస్తున్న సుకుమారి, నాగమణి, సుమతి ముగ్గురు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ కు బదిలీ కాగా, పుష్పలత వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి హెడ్ నర్స్ గా, ఉమ మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి హెడ్ నర్స్ గా పదోన్నతిపై వెళ్లారు. దీని కారణంగా ఆసుపత్రిలో ఒకేసారి ఆరు స్టాఫ్ నర్స్ పోస్టులు ఖాళీ అయ్యాయి. వీరి స్థానాల్లో వెంటనే కొత్త ఉద్యోగులు జాయిన్ కాకపోవడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలకు సమస్య ఏర్పడింది. ఆరోగ్య ఉప కేంద్రాల్లోని ఏఎన్ఎంలతో ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్సుల స్థానంలో వైద్య సేవలు అందించాల్సి వచ్చింది. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్సులు లేక వైద్య సేవల్లో అంతరాయాన్ని "సాధారణ బదిలీల ఎఫెక్ట్" అనే "వార్త" కథనం జిల్లా అధికారుల దృష్టికి వెళ్లడంతో వారు వెంటనే స్పందించారు. కాగా ఆసుపత్రిలో మిగిలిన ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్సుల పోస్టులు కూడా నియామకం జరపాలని ప్రజలు కోరుతున్నారు.

## ములకలపల్లి ఎంపీడీఓగా ఎస్.సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ

ములకలపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:



ములకలపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) గా ఎస్.వి.సత్యనారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఇంచార్జ్ ఎంపీడీఓగా విధులు నిర్వర్తించిన రామారావు స్థానంలో ఆయన పూర్తిస్థాయి బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ సత్యనారాయణ మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తానని తెలిపారు. కాగా, ఇప్పటివరకు ములకలపల్లి ఇంచార్జ్ ఎంపీడీఓగా అదనపు బాధ్యతలు చూసిన రామారావు.. ఇక్కడి నుండి రిలీవ్ అయి, తిరిగి తన సొంత స్థానమైన దమ్మపేట మండల పరిషత్ అధికారి (ఎంపీవో ) గా విధుల్లో చేరేందుకు వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓకు మండల అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన రాజేశ్వరి

అన్నపురెడ్డిపల్లి, జూన్ 20, ప్రభాతవార్త:



అన్నపురెడ్డిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఉద్యోగ బాధ్యతలను ధరావత్ రాజేశ్వరి స్వీకరించారు. వైరాలో మండల పంచాయతీ అధికారిణిగా విధులు నిర్వర్తించిన రాజేశ్వరి. ఎంపీడీవోగా ఉద్యోగన్నతిని పొంది. అన్నపురెడ్డిపల్లి మండలంకు శనివారం వచ్చారు. ఎంపీడీవోగా అదనపు విధులు నిర్వర్తించిన ఎస్వీ సత్యనారాయణ. ములకలపల్లి మండలంకు బదిలీ అయ్యారు. ఎంపీడీవో రాజేశ్వరి కు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది అభినందనలతో శుభాకాంక్షలు తెలిపారు.

# ముగిసిన అన్నా-అక్క శిక్షణ కార్యక్రమం

**కొత్తగూడెం టౌన్, జూన్ 20 ప్రభాతవార్త:**

రామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో కృత్రిమ మేధ, డిజిటల్ లెర్నింగ్‌పై నిర్వహించిన రెండు రోజుల అన్నాఅక్క శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. పద్మ తెలిపారు. ఈ రెండు రోజుల శిక్షణలో భాగంగా స్థానిక డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులకు అనుబోస్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అవని మాస్టర్ ట్రైనర్‌గా హాజరై ఏఐ, డిజిటల్ లెర్నింగ్‌పై అవగాహన కల్పించారు. వాస్తవ జీవిత సమస్యల పరిష్కారంలో ఏఐ, డిజిటల్ అభ్యాసం ఉపయోగాలు, మెషిన్ లెర్నింగ్ మోడల్ పనితీరు విధానం, ఏఐ, డీఎల్, ఎంఎల్, డీఎస్‌ల మధ్య తేడాలు, సి, సి++, జావా ప్రాథమిక అంశాలను వివరించారు. అలాగే కోడింగ్ అంటే ఏమిటి, సురక్షి త ఇంటర్నెట్ కనెక్షన్, పబ్లిక్ వైఫై ప్రమాదాలు, గోప్యత, డిజిటల్ ముద్ర, పాస్‌వర్డ్, ఖాతా భద్రత, నకిలీ వెబ్‌సైట్లు, స్పామ్ లింకులపై అవగాహన, సైబర్ భద్రత, సురక్షి త ఆన్‌లైన్ గేమింగ్, విద్యార్థుల నైతికత, హక్కులు, బాధ్యతలు తదితర అంశాలపై వివరించారు. డిగ్రీ పూర్తి చేసిన తరువాత విద్యార్థులు సెల్‌ఫోన్ల ద్వారా ప్రతి నెల ఆదాయం పొందే వివిధ విధానాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా




అనుబోస్ కళాశాల కంప్యూటర్ సైన్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఎన్. సుష్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ కె. సౌమ్య, వి. కళ్యాణి శిక్షణ ఇచ్చారు. ఎండి ఫిరోజ్ సాంకేతిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల నోడల్ అధికారులైన గణిత విభాగాధిపతి పి. అనురాధ, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ ఎ. వెంకటేశ్వర్లు, ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. అనిత పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్ర మంలో విద్యార్థులతో పాటు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. పూర్ణచంద్రరావు, కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ కె. వనజ, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. మధు, డాక్టర్ సునీత, డాక్టర్ ఎన్. విద్యా ప్రవీణ, అంజని, అరుణ, వెంకట రమణ, లక్ష్మీనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివజ్యోతి, చక్రవర్తి, దిలావర్, సైదులు, పాల్గొన్నారు.




# వర్షం బీభత్సము...

**- విరిగిపడిన భారీ వృక్షాలు...**

**- స్పందించిన సర్పంచ్ పూర్ణ**

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:**

మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షం, ఈదురుగాలుల కారణంగా పెద్దతండా నుండి మునియా తండాకు వెళ్లే ప్రధాన రహదారిపై రెండు చోట్ల భారీ రక్షి చెట్లు కూలిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న సర్పంచ్ లావుడ్య పూర్ణ వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం స్వయంగా దగ్గరుండి కూలిపోయిన చెట్లను నరికించి, రహదారి మార్గం నుండి పక్కకు తొలగించే పనులను చేపట్టించారు. దీంతో రాకపోకలు తిరిగి సాధారణ స్థితికి చేరుకుని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ లావుడ్య పూర్ణ సేవాభావాన్ని గ్రామ ప్రజలు అభినందించారు.

# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు : ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, జూన్ 20 ప్రభాతవార్త:**

ఆదివారం జరిగే నీట్2026 ప్రవేశ సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని మొత్తం 04 పరీక్షా కేంద్రాల్లో మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు. సింగరేణి ఉమెన్స్ కళాశాల (కొత్తగూడెం), టిజిఎస్ డబ్ల్యూఆర్ స్కూల్ !! జూనియర్ కాలేజ్(బాలికల) పాల్వంచ, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ (ఆటోనోమోస్) లక్ష్మీదేవిపల్లి పాల్వంచ, ఎస్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ !! సైన్స్ కళాశాల కొత్తగూడెం లలోని పరీక్షా కేంద్రాల్లో జరగబోయే ఈ పరీక్షకు జిల్లా నుండి 1128 అభ్యర్థులు హాజరు కానున్నట్లు వెల్లడించారు. పరీక్ష కేంద్రాల వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదని, సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధమని, పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 210626 ఉదయం 06:00 గంటల నుండి



సాయంత్రం 06:00 గంటల వరకు మూసివేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# కాంగ్రెస్‌కి నూకలు చెల్లాయ్...

**- హామీలను నెరవేర్చటంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలం**

**- తెలంగాణాలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే...**

**- ప్రతి కార్యకర్త, నాయకుడు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలి...**

**- భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం**

**- పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కరణం సాయి పరిణితి**

**కొత్తగూడెం టౌన్, జూన్ 20 ప్రభాతవార్త:**

ప్రతి బిజెపి కార్యకర్త తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వము వైఫల్యాలను ప్రజల ముందు ఉంచాలని అదేవిధంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వము ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపులో భాగస్వామ్యం కావాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కరణం సాయి పరిణితి అన్నారు. భద్రాద్రి జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపులో ప్రతి కార్యకర్త, నాయకులు భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని కావున ప్రతి బిజెపి కార్యకర్త పార్టీ కోసం పనిచేస్తూ పార్టీని తెలంగాణలో మరింత బలోపేతం చేయాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వము 6 గ్యారంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చింది. కానీ హామీలను




నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగాన్ని బలహీనపరిచిందని రైతులకు రైతు భరోసా ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని, అదేవిధంగా ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు లో పూర్తిగా విఫలమైందని అన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వము ఎలాగైతే ప్రజలను మాయమాటలు చెప్పి మోసం చేసిందో ఇప్పుడు రేవంత్ రెడ్డి గారి సర్కార్ కూడా అలాగే చేస్తూ ప్రజలని మోసం చేస్తుందని అన్నారు. అదేవిధంగా అధికారంలోకి వస్తే జాబు కాలండర్ ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఉద్యోగాలు ఇస్తామని రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారు కానీ నేటికీ అది అమలు కావడం లేదు దీనివల్ల యువత పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్య ఎదుర్కొంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో కూడా రేవంత్ రెడ్డి సర్ గారు పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంజా ధర్మా ,పొడియం బాలరాజు, కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుణ్యం బిక్షపతి, డాక్టర్ వెంకన్న, భోగి కృష్ణయ్య, ఉపాధ్యక్షులు భూక్య దివ్యశ్రీ, ఎస్ ఐ ఆర్ జిల్లా కన్వీనర్ మోహన్ కృష్ణ, జిల్లా ఆఫీస్ సెక్రటరీ కుమార్ వివిధ మండలాల అధ్యక్షులు ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసుల సత్వర పరిష్కారం

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత**

**కొత్తగూడెం లీగల్, జూన్ 20 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ హైదరాబాద్ ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్‌పర్సన్ ప్రేమలత మాట్లాడుతూ... లోక్ అదాలత్ ద్వారా ప్రజలు తమ వివాదాలను సత్వరంగా, సులభంగా, తక్కువ ఖర్చుతో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కోర్టుల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు కేసులను పరస్పర రాజీ మార్గం ద్వారా పరిష్కరించే అవకాశం లోక్ అదాలత్ ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం మోటారు వాహన ప్రమాద కేసులలో రాజీ కుదిరిన బాధితులకు అవార్డు కాపీను అందజేశారు. కక్షి దారులకు పులిహార మరియు మంచినీటి సదుపాయాన్ని ఎస్బిఐ బ్యాంకు వారి సౌజన్యంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. కిరణ్ కుమార్ న్యాయవాదులు, బ్యాంకు ప్రతినిధులు, కక్షి దారులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణ సదస్సుఖిను జయప్రదం చేయండి

**- కార్పొరేట్ టీబీజీకేఎస్ ఆఫీసులో పోస్టర్ ఆవిష్కరణ**



**కొత్తగూడెం టౌన్, జూన్ 20 ప్రభాతవార్త:**

కొత్తగూడెంలో జరిగే సింగరేణి పరిరక్షణ సదస్సును జయప్రదం చేయాలని ముఖ్య ప్రధాన కార్యదర్శి టీబీజీకేఎస్ కాపుకృష్ణ అన్నారు. కార్పొరేట్ ఆఫీసులో వైస్ ప్రెసిడెంట్లు తుమ్మ శ్రీనివాస్, గడప రాజయ్య ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ... సింగరేణి లో జరుగుతున్నా ఇబ్బందికర పరిస్థితులు మెడికల్ బోర్డు నిర్వహించడం, 250 ఇంటి స్థలం, మారుపేరుల సమస్య అన్నింటి మీద హరీష్ రావు గారి చేత పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉంటుంది కాబట్టి కార్మిక సోదరులందరూ పాల్గొనాలని కార్మికులకు తెలియజేస్తూ ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరుతూ పోస్టరు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంచర్ల శ్రీనివాస్, మీసాల మురళి,నమిళ్ల వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రవి, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

# యోగాను ఆచరిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలి

**- హెడ్ఆఫీస్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం...**

**కొత్తగూడెం, జూన్ 20 ప్రభాతవార్త:**

భారత ప్రభుత్వము, ఆయుష్ మంత్రిత్వ శాఖ, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయములో అధికారులు, ఉద్యోగులు, పాటశాలల విధ్యార్థినీ విద్యార్థులతో అందరితో సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా జిఎం(క్వాలిటి) సిహెచ్.వెంకట రమణ, జిఎం(ఓసిపి) పి.ఎలిషా, జిఎం(పర్సనల్) ఈఈ అండ్ ఆర్సి ఏజేఎం మురళిధర రావు, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్‌వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ఎస్.పితాంబర రావు, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ ఎస్.వెంకటాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ... మన భారతదేశంలో పుట్టినటువంటి యోగా అంతర్జాతీయంగా గుర్తించబడి మానవాళికి ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగ పడుతుంది అని, యోగాని అన్ని దేశాలకు విస్తరించాలనే ఉద్దేశంతో ప్రతీ సంవత్సరం జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ వ్యాప్తముగా ఆరోగ్యకరమైన వృద్దాప్యం కోసం యోగా అనే నినాదం తో నిర్వహించుకుంటున్నామని దీని ద్వారా ప్రతీ వ్యక్తి యొక్క ఆరోగ్యం, దాని



వల్ల కుటుంబం, కుటుంబం వల్ల సమాజం అందరూ శారీరకముగా, మానసికముగా బాగుంటారని అన్నారు. గత 12 సంవత్సరాలుగా సింగరేణి సంస్థ యోగాకు పూర్తి సహకారం అందిస్తూ ప్రోత్సహిస్తోందని, దీని కొరకు ప్రత్యేకముగా బడ్జెట్ ను కూడా కేటాయించి యోగాను నిరంతరాయంగా ఆచరించడం కోసం యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని, కార్మికులు కూడా యోగాను ఆచరిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని వారు పిలుపునిచ్చారు. డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, కార్పొరేట్ పరిధిలోని వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, వివిధ శాఖల అధిపతులు, ఉద్యోగులు, ఇతర అధికారులు, ఎస్ అండ్ పిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్, సింగరేణి మహిళా కళాశాల, నర్సింగ్ కళాశాల విధ్యార్థినులు, యోగా మాస్టర్లు పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం...

**- కొత్తగూడెం ఏరియా జీఎం షాలేంరాజు**

**రుద్రంపూర్, జూన్ 20 ప్రభాతవార్త:**

యోగా ద్వారా ఒత్తిడిని అధిగమించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చుని, సంస్థ ఉద్యోగుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుందని సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం షాలేంరాజు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం, కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు కోల్ ఇండియా అనుబంధ బొగ్గు సంస్థలలో యోగా ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ మేరకు సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి దిశానిర్దేశాలతో సంస్థ వ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా రుద్రంపూర్ ఆర్‌సిఓఏ క్లబ్ ప్రాంగణంలో భారీ యోగా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు హాజరై యోగా సాధనలో పాల్గొన్నారు. ఆరోగ్యపరమైన శ్రేయస్సు దృష్ట్యా నిర్వహిస్తున్న ఈ యోగా కార్యక్రమాలు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యకరమైన



జీవనశైలిని అలవర్చుకోవడానికి దోహదపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కొంత సమయాన్ని యోగా సాధనకు కేటాయించాలని, సురక్షి తమైన పని విధానాలను పాటిస్తూ ఆరోగ్యవంతమైన జీవనశైలితో ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ఉద్యోగులందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు ఎస్ఓ టు జీఎం ఎం. గోవిందరావు గారు, ఏఐటీయూసీ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ రాములు, ఐఎన్‌టీయూసీ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, (సీఎంఓఏఐ) జనరల్ సెక్రటరీ ఉపేందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వరరావు, పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి, ఏరియా ఇంజనీర్ రామకృష్ణ, ఎంవీటీసీ మేనేజర్ లక్ష్మణ్, వివిధ విభాగాల అధిపతులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు మరియు అప్రెంటిస్‌లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఆరోగ్య కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలి

**- వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపర్చాలి...**

**- కుంజా వనజ మృతిపై డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఆరా**

**కొత్తగూడెం, జూన్ 20 ప్రభాతవార్త:**

మాతాశిశు మరణాల నివారణకు ప్రతి ఆరోగ్య కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని, వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న కుంజ వనజ మృతి ఘటనపై డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ !! ఫ్యామిలీ వెల్ఫేర్ జిల్లాకు విచ్చేసి కుంజా వనజ మృతి సంఘటనపై సమగ్రంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య !! ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, డిసిహెచ్ఎస్ రవిబాబు, సంబంధిత వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బందితో సమావేశమై గర్భిణికి అందించిన వైద్య సేవలు, చికిత్స వివరాలు, రిఫరల్ ప్రక్రియ, సంఘటనకు దారితీసిన పరిస్థితులు తదితర అంశాలపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత రికార్డులను పరిశీలించి, విధుల నిర్వహణలో ఎలాంటి లోపాలు జరిగాయో సమగ్రంగా విచారణ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. విచారణ నివేదికను త్వరితగతిన ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతి, మాతాశిశు ఆరోగ్య సేవలు, కుటుంబ నియంత్రణ, వ్యాధి నియంత్రణ కార్యక్రమాలు, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, టీకా కార్యక్రమం, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ల పనితీరు,



సికిల్ సెల్ అనీమియా నియంత్రణ కార్యక్రమం, క్షయవ్యాధి నిర్మూలన, కుష్ఠు నిర్మూలన, వెక్టర్ బోర్న్ వ్యాధుల నివారణ తదితర అంశాలపై కార్యక్రమాల వారీగా సమీక్ష నిర్వహించారు. ప్రతి కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను శాతానికి శాతం సాధించాలని, పెండింగ్ అంశాలను వెంటనే పూర్తి చేయాలని, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ వైద్య సంస్థల్లో గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, హైరిస్క్ గర్భిణులను ముందస్తుగా గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో రిఫరల్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎమ్హెచ్ఓ తుకారాం రాథోడ్, డిసిహెచ్ఎస్ రవిబాబు, ప్రోగ్రాం ఆఫీసర్ లు ప్రతాప్, ప్రసాద్, దినేష్, మోహన్, రామ్ ప్రసాద్ , విప్లవ్ కుమార్, సలిత, శ్రీధర్ ,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# రెట్రో రిఫ్లెక్టివ్ టేప్ విధానాన్ని రద్దు చేయాలి

**- క్యూఆర్ కోడ్ నిబంధనతో వాహనదారులపై**

**మోయలేని ఆర్థిక భారం**

**కొత్తగూడెం టౌన్, జూన్ 20 ప్రభాతవార్త:**



రెట్రో రిఫ్లెక్టివ్ టేప్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని, ఈ విధానం వల్ల ఆటో డ్రైవర్లతో పాటు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు, ఆర్థిక నష్టం కలుగుతున్నాయని ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. కొత్తగూడెం పరిధిలోని ఆర్టీఏ కార్యాలయం ఎదుట యూనియన్ ఆధ్వర్యంలో శనివారం భారీ ధర్నా నిర్వహించి, అనంతరం ఆర్టీఏ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటారు వాహన చట్టంలో ఎక్కడా లేకపోయినా రవాణా శాఖ వీటికి కొత్తగా క్యూఆర్ కోడ్ నిబంధనను చేర్చి ప్రైవేట్ కంపెనీల దోపిడీకి ఊతమిస్తోందని మండిపడ్డారు. గతంలో వాహనదారుల ఆందోళనలతో వెనక్కి తగ్గిన రవాణా శాఖ, ఇప్పుడు మళ్లీ గుట్టుగా ఈ దోపిడీ విధానాన్ని అమలులోకి తెచ్చిందని విమర్శించారు. సాధారణ రిఫ్లెక్టివ్ టేపుల కంటే రెట్టింపు ధరలతో విక్రయిస్తూ, వాహనం చుట్టూ 22 మీటర్ల నుంచి 26 మీటర్ల వరకు టేపులను అతికించాలనే కొత్త నిబంధనతో ఆటోలు, మ్యాక్సీ క్యాబ్‌లు, లారీలు, బస్సుల యజమానులపై వేలాది రూపాయల అదనపు భారం వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఒకే ఒక్క ప్రైవేట్ కంపెనీకి లాభం చేకూర్చడం కోసమే ఈ దోపిడీకి రంగాన్ని సిద్ధం చేశారని, తక్షణమే ఈ నిబంధనలను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ, చింటూ, సురేష్, మోహన్, శీను, సోను, తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** త్రివేణి పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... యోగా శారీరక, మానసిక ఆరోగ్యాలను మెరుగుపరిచే గొప్ప సాధనమని పేర్కొన్నారు. ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవడటంతో పాటు ఏకాగ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకుల ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ యోగాసనాలు, ప్రాణాయామాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ."త్రివేణి పాఠశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సీఆర్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, సూర్యనారాయణ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



## అనాధ శవానికి అన్నం అంత్యక్రియలు

**ఖమ్మం అర్బన్,జూన్19(ప్రభాతవార్త):**

అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు అనాధ మృతదేహానికి శనివారం అంత్యక్రియలు నిర్వహించారు.ఖమ్మం జీఆర్పి పోలీస్ పరిధిలోని బోనకల్ మోటమర్రి రైల్వేస్టేషన్ల మధ్యలో 30 సంవత్సరాల గుర్తుతెలియని యువకుడు ఈ నెల 17వ తారీఖు నాడు రైలు నుండి జారిపడి మృతి చెందినాడు అట్టి మృతదేహాన్ని రైల్వే పోలీస్ వారు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురికి తరలించి భద్రపరిచినారు ఇప్పటివరకు మృతుడి కొరకు ఎవరూ రానందున అనాధ శవంగా భావించిన రైల్వే పోలీస్ వారు మృతదేహాన్ని దహన సంస్కారం చేయమని లిఖిత పూర్వకం గా పత్రం అన్నం ఫౌండేషన్ కి ఇచ్చినారు అన్నం ఫౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని రైల్వే పోలీస్ వారు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని తెల్ల వస్త్రంలో చుట్టి పూలు పూలదండలతో గౌరవించి



బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి దాన సంస్కారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలి

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,జూన్ 20 :**



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంపాక్ట్ రీజియన్ 3 . ఇగ్నిటర్స్ క్లబ్ మరియు జి వీ మాల్ సంస్థ అధ్వర్యంలో శనివారం గొల్లగూడెం వరంగల్ హైవే ల లో గల జీవి మాల్ వేర్ హౌస్ లాక్



ఉద్యోగస్తులకు యోగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు గుర్రం మురళీ. మాధురి. ఇంపాక్ట్ రీజియన్ 3 ప్రెసిడెంట్ .నవాబ్ పాషా.నేషనల్ సర్వీస్ కోఆర్డినేటర్ జుదీభీ ప్రసాద్. ఇగ్నిటర్స్ ప్రెసిడెంట్ నాగరాజు దేవర వేములురీ యోగా ట్రైనర్ సుధా సంస్థ బాధ్యులు బచ్చు రాజగోపాల్ . పాసంగుల విజయ్ సుమారు 300 మంది సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు..

## త్రివేణిలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 20, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మంలోని త్రివేణి పాఠశాల ఆధ్వర్యంలో శనివారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆరోగ్యం, ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెంపొందించడమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం ఈ యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "యోగ" భారతదేశం ప్రపంచానికి అందించిన ఒక గొప్ప వరం అని,యోగ ద్వారా ఒక ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో యోగా ట్రైనర్ చైతన్య కిషోర్ , పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్



ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్,ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## నీట్ (యూజి) పరీక్ష కేంద్రాల సందర్శించిన వన్ టౌన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్లు

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**

ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించే నీట్ (యూ జి ) 2026 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాలను ఖమ్మం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 7:15 గంటల వరకు సెక్షన్ 163 తీవిళీళీ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల వద్ద పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీస్ అధికారులు పర్యటించారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు,



స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు.

## హార్వెస్ట్ కు జాతీయ స్థాయి "బెస్ట్ పార్టిసిపేషన్ అవార్డు"

**ఖమ్మద్ విద్యా విభాగం, జూన్ 20 ప్రభాతవార్త:**

జాతీయ స్థాయిలో యూనిఫైడ్ కౌన్సిల్ నిర్వహించిన ఒలింపియాడ్స్ 202526 పరీక్షల్లో హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విశేష ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఒలింపియాడ్స్ వైపు ప్రోత్సహించడంలో విశేష కృషి చేసినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. పార్వతి రెడ్డి కి యూనిఫైడ్ కౌన్సిల్ ప్రతిష్ఠాత్మకమైన బెస్ట్ పార్టిసిపేషన్ అవార్డు"ను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ పి.రవిమారుత్ మాట్లాడుతూ... విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, విశ్లేషణాత్మక ఆలోచన, పోటీ పరీక్షల పట్ల



ఆసక్తిని పెంపొందించేందుకు హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ అవార్డు పాఠశాల విద్యా ప్రమాణాలకు, ఉపాధ్యాయుల అంకితభావానికి, విద్యార్థుల పట్టుదలకు నిదర్శనమని వారు తెలిపారు. నాణ్యమైన విద్య, విలువలతో కూడిన బోధన, ఆధునిక అభ్యాస పద్ధతులు పోటీ పరీక్షల్లో విద్యార్థులను ప్రోత్సహించే ప్రత్యేక కార్యక్రమాలతో హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ ముందుంటుందని, ఖమ్మం జిల్లా విద్యా రంగంలో తన ప్రత్యేక స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, "ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి, జాతీయ స్థాయిలో విజయాల వైపు నడిపించడమే మా లక్ష్యం" అని తమ పాఠశాల లక్ష్యమని తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. పార్వతి రెడ్డి ని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హృదయపూర్వకంగా అభినందించారు.

## రైతుల పక్షాన నిరంతర పోరాటమే నా ధ్యేయం

### - మాజీ పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు

**ప్రభాతవార్త గాంధీ చౌక్ జూన్ 20:**

రైతుల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని మాజీ పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 17వ లోక్సభలో బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా రైతు సమస్యలపై పార్లమెంటు వేదికంగా నిరంతరం ఎన్నోసార్లు ప్రస్తావించి వారి హక్కుల కోసం పోరాటం చేశానని తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రైతన్నగానీ దేశానికి ఆదర్శంగా నిలిపేలా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని ఆయన గుర్తు చేశారు. రైతుబంధు, రైతు బీమా, 24 గంటలు ఉచిత కరెంటు, కాళేశ్వరం వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు విస్తృత స్థాయిలో పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి తద్వారా వ్యవసాయం లాభసాటి రంగంగా మార్చిన ఘనత నాటి కెసిఆర్ ప్రభుత్వాని దేనని తెలియజేశారు. వ్యవసాయ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని రైతు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న పంట కొనుగోలు సమస్యలు, గిట్టుబాటు ధరలు, సాగునీటి ఇబ్బందులు ఎరువులు, విత్తనాల కొరత, విద్యుత్ సమస్యలు వంటి అనేక అంశాలపై కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం వత్తిడి తీసుకొస్తానని తెలియజేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలల్లో రైతుల ఖాతాలో నేరుగా పెట్టుబడి సాయం జమ చేసి రైతు కుటుంబాలకు భరోసా కల్పించి తెలంగాణను వ్యవసాయ రంగంలో దేశానికి ఆదర్శంగా నిలిపిందని తెలియజేశారు ప్రతి పంటను చివరి గింజ వరకు కొనుగోలు చేసి రైతుకి అండగా నిలవాలనే విధానాన్ని నాడు కెసిఆర్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిందని తెలియజేశారు. ప్రస్తుతం రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే రైతు సంఘాలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ మరో రైతు ఉద్యమానికి సిద్ధంగా ఉంటుందని రైతు సంక్షేమమే బి ఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నదాతకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో నేత్రపర్వంగా యోగా దినోత్సవం

### - కనువిందు చేసిన విద్యార్థుల యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ధ్యానం

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 20, ప్రభాతవార్త :**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవ



ముందస్తు సంబరాలను శనివారం నేత్రపర్వంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు యోగాసనాలు, సూర్య నమస్కారాలు, ధ్యానం లను నిర్వహించి హుషారుగా గడిపారు. విద్యార్థులు పలు రకాల యోగాసన భంగిమలను వేసి, 12 రకాల సూర్య నమస్కారాలను ప్రదర్శించారు. యోగా గురువు సూచనల మేరకు ధ్యానం ను నిష్టగా నిర్వహించారు. వివిధ రకాల యోగాసన భంగిమలతో పాఠశాల మైదానం కనువిందు చేసింది.ఈ సందర్భంగా యోగాసనాలలో పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రపంచానికి మన భారతదేశం ఇచ్చిన గొప్పకానుక యోగ అని తెలిపారు. యోగాసనాలు ప్రతి ఒక్కరిని నిత్యం ఉత్తేజకరంగా ఉంచుతుంది అని తెలిపారు. మానసిక, శారీరక దృఢత్వానికి, మానసిక ప్రశాంతతకు యోగా ధ్యానం ఉపయోగపడతాయని తెలియజేశారు. అనంతరం పాఠశాలలో ఫాదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరికి తండ్రి గొప్ప హీరో అని పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పేర్కొన్నారు. ఫాదర్స్ డే సందర్భంగా విద్యార్థులందరికీ ఫాదర్స్ డే గ్రీటింగ్ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా అనే నినాదంతో జీఎం కార్యాలయంలో జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో సామూహిక యోగా కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ.. ఒత్తిడితో కూడిన నేటి జీవనశైలిలో యోగా ఒక వరం లాంటిదని, కార్మికులు, సిబ్బంది ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు సంస్థ ఉత్పాదకత కూడా పెరుగుతుందని అన్నారు. యోగా ట్రైనర్ జి. సాంబశివరావు సిబ్బందితో ఆసనాలు వేయించి, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం డి. వెంకట రామారావు, ఏజీఎంలు ఎస్. రమేశ్, సిహెచ్. సీత రాంబాబు, కార్మిక సంఘాల నాయకులు వై. రాంగోపాల్, ఎస్కె అబ్దుల్ రవూఫ్, సీఎంఓఏఐ జనరల్ సెక్రటరీ వి. మధన్ నాయక్, వివిధ విభాగాల అధికారులు, సింగరేణి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కల్యాణి, విద్యార్థులు జీఎం ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సంత ఏర్పాటు పనులు



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20:** మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేయబోయే సంత పనులను స్థానిక ప్రజాప్రతినిధులు పరిశీలించారు. శనివారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు కోలపిన్ని మానస, వేర్పుల నరేష్ ఈ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తెస్తున్న ఈ సంతను త్వరలోనే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సంత పరిసర ప్రాంతాల్లో ప్రజలెవరూ చెత్తాచెదారం, ఇతర వ్యర్థ పదార్థాలను వేయరాదని కోరారు.ఈ కార్యక్రమంలో ఎండి యాకూబ్ అలీ, నెట్టం రాధాకృష్ణ, గిరి అయ్యగారు, మచ్చ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## దోసపాటి వెంకటేశ్వరరావుకు ఘన సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20:**



తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్మించనున్న శ్రీతెలంగాణ భవనశ్రీ నిర్మాణ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన ఎస్కేటీ గ్రూప్ అధినేత దోసపాటి వెంకటేశ్వరరావును మణుగూరు ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం గుట్టమల్లారంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉచిత అంతిమ యాత్రా రథం, పురప్రజలకు బల్లల ఏర్పాటు, ఆలయాలకు ప్రధాన దాతగా ఆయన అందిస్తున్న సేవలను వక్తలు కొనియాడారు. ఆలయ పూజారుల వేద ఆశీర్వచనాల నడుమ పురప్రముఖులు ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కడవెండి విశ్వనాథగుప్తా, దుగ్గి సతీష్, దోసపాటి నాగేశ్వరరావు, వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ మిట్టపల్లి శ్యామ్, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా కార్మిక కాలనీల్లో రాత్రి గస్తీ పెంచాలి

### - జిల్లా ఎస్పీ రోహిత్ రాజుకు టీబీజీకేఎస్ వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20:**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ, బాంబే కాలనీ, సిటైప్ కాలనీలో దొంగతనాలు, ఆకతాయిల ఆగడాలను అరికట్టేందుకు రాత్రి వేళల్లో పోలీస్ గస్తీని మరింత పెంపొందించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు. శనివారం జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజును శనివారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం ప్రత్యేక చొరవతో మూడేళ్ల క్రితమే పోలీస్ శాఖకు సిసి కెమెరాలను అందించిందని, అయితే వాటిని నేటికీ పోలీస్ స్టేషన్ నెట్‌వర్క్‌కు అనుసంధానం చేయకపోవడం వల్ల అత్యవసర సమయాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వెంటనే ఆ కెమెరాలను అనుసంధానించడంతో పాటు, నిరంతరం మరమ్మతులు చేస్తూ పూర్తి స్థాయిలో వాడుకలోకి తీసుకురావాలని కోరారు. గతంలో కాలనీ ఏరియాలో పనిచేసిన పోలీస్ కంట్రోల్ రూమ్‌ను తిరిగి ప్రారంభించి, సిబ్బందిని నియమించడం ద్వారా కార్మిక కుటుంబాలకు భరోసా కల్పించాలని, నిర్మానుష్య ప్రదేశాల్లో యువత మత్తు పదార్థాలకు బానిసలవుతూ భయాందోళనలు సృష్టిస్తున్నారని, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అర్ధరాత్రి వరకు రోడ్లు, బ్రిడ్జిలపై కూర్చుని అల్లర్లు సృష్టిస్తున్న మూకలపై చర్యలు తీసుకోవాలని కాలనీల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న పశువుల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇటీవల ఆవు దాడిలో ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటనను గుర్తు చేస్తూ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పశువుల సమస్యను పరిష్కరించాలని, పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సింగరేణి కార్మికుల భద్రత దృష్ట్యా కాలనీల్లో 24 గంటల పెట్రోలింగ్ నిర్వహించి శాంతిభద్రతలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, బొద్దుల ప్రవీణ్ కుమార్, మొగిలి రాజయ్య, మనోహర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్ లో విద్యుత్ ఉద్యోగుల ధర్నా

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20:**



వైటీపీఎస్ స్టేజ్ 1, స్టేజ్ 2 లలోని యాష్ ప్లాంట్, కోల్ ప్లాంట్‌లను ప్రైవేటీకరించే ప్రతిపాదనలను నిరసిస్తూ తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం రెండో రోజు బీటీపీఎస్‌లో ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. "సేవ్ వైటీపీఎస్ సేవ్ జెన్కో" అంటూ గంటపాటు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ రీజినల్ కన్వీనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వైటీపీఎస్ లోని కీలక విభాగాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్న యాజమాన్యం, భవిష్యత్తులో ఇతర విద్యుత్ కేంద్రాల్లోనూ ఇదే పద్ధతిని అమలు చేసే కుట్ర చేస్తోందని అన్నారు. యాజమాన్య పోకడలకు వ్యతిరేకంగా ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యుత్ ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు బి. రవి ప్రసాద్, డి. మహేష్.వి. ప్రసాద్,దయాకర్, సిద్దుల హుస్సేన్, వి. అనిల్, ఎండి ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.




## రైతు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనాలి

### - మణుగూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20:**



ఎంతో కష్టపడి రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని బీఆర్ఎస్ మణుగూరు మండల మాజీ అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు కుంట లక్ష్మణ్ అన్నారు . శనివారం మణుగూరు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలు ఇచ్చి, ఇప్పుడు రైతులను దిక్కుతోచని స్థితిలోకి నెట్టేసిందని విమర్శించారు. గత యాసంగిలో ధాన్యం కొనుగోళ్లు సకాలంలో చేపట్టకపోవడం, మిల్లుల వద్ద రైతులను ఇబ్బందులకు గురిచేయడం వల్లే కొందరు రైతులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ఆదేశాల ప్రకారమే ధాన్యం కొంటామన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ఎన్నికల మేనిఫెస్టో హామీలను తక్షణమే అమలు చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు, ముత్యం బాబు, వట్టం రాంబాబు, అడపా అప్పారావు, ఎడ్ల శ్రీనివాస్, ముద్దంగుల కృష్ణ, అక్కి నరసింహారావు, తడికమల ప్రభుదాస్, వేల్పుల సురేష్, జావిద్ పాషాలు, బోశెట్టి రవి, ఆవుల నర్సింహారావు వి రాంబాబు, రామకోటి సృజన్, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మణుగూరు కోర్టులో లోక్ అదాలత్ విజయవంతం

### - 147 కేసుల పరిష్కారం

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20:**




మణుగూరు ప్రథమ శ్రేణి కోర్టు లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతమైంది. మొత్తం 2,199 పెండింగ్ కేసులుండగా, అందులో 147 కేసులు పరిష్కారమయ్యాయి. పరస్పర రాజీ ద్వారా 42 పోలీసు కేసులు, 2 చెక్ బౌన్స్ కేసులు ముగియగా, నేరాన్ని అంగీకరించిన మరో 52 పోలీసు కేసుల్లో నిందితులకు కోర్టు రూ. 1,15,000 జరిమానా విధించింది. అలాగే 385 పెట్టి కేసులకు రూ.2,16,000, 213 ఈపెట్టి కేసులకు రూ.24,700 జరిమానా వసూలు చేశారు. బ్యాంకుల ముందస్తు వివాదాలకు సంబంధించి 55 కేసులు పరిష్కారమై, బాకీదారులు రూ.30,27,800 చెల్లించారు. ఈ సందర్భంగా ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కంబపు సూరి రెడ్డి మాట్లాడుతూ.. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరస్పర రాజీతో త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని, దీనివల్ల కక్షిదారులకు సమయం, ఆర్థిక భారం తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ మధు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పద్మావతి, న్యాయవాదులుసంధ్య, నాగార్జున్ రెడ్డి, సర్వేశ్వరరావు, రాము, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

# కెఓసీ కార్మికులకు ఇల్లందులో క్వార్టర్లు కేటాయించాలి

**- అర్హులైన అందరికీ కౌన్సెలింగ్ నిర్వహించాలని ఏఐటీయూసీ డిమాండ్**




**ఇల్లందు అర్బన్, జూన్ 20, ప్రభాతవార్త:**

ఇల్లందు ఏరియాలో ఖాళీగా ఉన్న సింగరేణి నివాస క్వార్టర్లను అర్హులైన ఉద్యోగులకు కేటాయించడంతో పాటు కెఓసీ (కోయగూడెం ఓసీపీ) కార్మికులకు కూడా కౌన్సెలింగ్‌లో అవకాశం కల్పించాలని ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సంఘ ప్రతినిధి బృందం సీనియర్ పర్సనల్ అధికారికి వినతిపత్రం సమర్పించింది. అనంతరం యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ, ఇల్లందు ఏరియాలో సుమారు 500 నుంచి 600 వరకు సింగరేణి నివాస క్వార్టర్లు అందుబాటులో ఉండగా, ఉద్యోగుల సంఖ్య సుమారు 400 మాత్రమే ఉన్నప్పటికీ గణనీయ సంఖ్యలో క్వార్టర్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఒకవైపు విలువైన కంపెనీ ఆస్తులు వినియోగంలో లేకపోగా, మరోవైపు అర్హులైన ఉద్యోగులు క్వార్టర్ల కోసం ఎదురుచూడాల్సి వస్తోందన్నారు. ఖాళీ క్వార్టర్లలో తలుపులు, కిటికీలు, నీటి పైపులు, విద్యుత్ సామగ్రి తదితర వస్తువులు చోరీకి గురవుతున్నాయని, మరికొన్ని చోట్ల అనధికార వ్యక్తులు ప్రవేశించి మద్యం సేవించడం, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో కాలనీల వాతావరణం దెబ్బతినడంతో పాటు కంపెనీ ఆస్తులు కూడా నష్టపోతున్నాయని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న క్వార్టర్లు శిథిలావస్థకు చేరుకుని భవిష్యత్తులో సంస్థపై మరమ్మతుల భారం పెరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల ఖాళీ క్వార్టర్లను అర్హులైన ఉద్యోగులకు కేటాయించడం ద్వారా కంపెనీ ఆస్తుల పరిరక్షణ, సద్వినియోగం, ఉద్యోగుల సంక్షేమం అనే మూడు లక్ష్యాలను సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. ఇల్లందు ఏరియా పరిధిలోని కోయగూడెం ఓసీపీ ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సెలింగ్‌లో అవకాశం కల్పించకపోవడాన్ని యూనియన్ తీవ్రంగా ఖండించింది. కోయగూడెం ఓసీపీ ఇల్లందు ఏరియాలో భాగమైనందున అక్కడి ఉద్యోగులకు కూడా క్వార్టర్ల కేటాయింపులో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేసింది. అదేవిధంగా ఇతర ఏరియాల్లో పనిచేస్తున్నప్పటికీ వారి కుటుంబ సభ్యులు, వృద్ధ తల్లిదండ్రులు ఇల్లందులో నివసిస్తున్న ఉద్యోగులకు కూడా కౌన్సెలింగ్‌లో అవకాశం కల్పించాలని కోరారు.




# ధాన్యం కొనుగోలులో రైతులకు తీవ్ర అన్యాయం

**- బీజేపీ-కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతాంగాన్ని మోసం చేస్తున్నాయి**

**- ప్రతి గింజ కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ డిమాండ్**

**- మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ విమర్శలు**

**ఇల్లందు, జూన్ 20 ప్రభాతవార్త:**



రైతులు పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి రైతాంగాన్ని మోసం చేస్తున్నాయని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆరోపించారు. శనివారం ఇల్లందులోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వాల వైఖరిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పిందని ఆమె విమర్శించారు. ధాన్యం కొనుగోలు విషయంలో స్పష్టత లేకుండా రైతులను అయోమయానికి గురిచేస్తూ డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎంత ధాన్యం కొనుగోలు చేస్తే అంతే పరిమితిలో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం రైతాంగ వ్యతిరేక విధానాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ప్రకటనపై ప్రభుత్వంలోని కొందరు మంత్రుల నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతోందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని బయటపెడుతోందని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి పరిమితులు, నియమనిబంధనలు లేకుండా పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాన్ని గుర్తించి వారికి గిట్టుబాటు కల్పించే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులకు అన్యాయం జరగలేదని పేర్కొన్నారు. నేడు రైతాంగం ఆ పాలన విలువను గుర్తిస్తోందని, ప్రస్తుతం ఎదురవుతున్న ఇబ్బందులతో కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తి పెరుగుతోందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతాంగం తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, రైతులకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, టేకులపల్లి పీఏసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్, పార్టీ నాయకులు సిలివేరు సత్యనారాయణ, ఎస్. రంగనాథ్, భూక్యా దళ్‌సింగ్ నాయక్, జబ్బార్, దాస్యం ప్రమోద్ కుమార్, తోట లలిత శారదా, శీలం రమేష్, నెమలి ధనలక్ష్మి ఓ, సూర్నపాక సత్యనారాయణ, బొమ్మెర ప్రసాద్, బావుసింగ్, అబ్దుల్ నబి, ఘాజీ, నీలం రాజశేఖర్, బండారు శ్రీను, ఉపేందర్, గిన్నారపు రాజేష్, పాబోలు మణికిరణ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

**- జాతీయ లోక్ అదాలత్‌లో 807 కేసుల పరిష్కారం**

**- సమయం, ధనం ఆదా చేసుకునే ఉత్తమ వేదిక**

**లోక్ అదాలత్: జడ్జి స్వరూప కాటం**




**ఇల్లందు, జూన్ 20, ప్రభాతవార్త:**

రాజీ మార్గమే రాజమార్గమని, చిన్నచిన్న వివాదాలను కోర్టుల చుట్టూ తిరుగుతూ కాలయాపన చేయకుండా పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి స్వరూప కాటం సూచించారు. శనివారం ఇల్లందు కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన మెగా లోక్ అదాలత్‌లో మొత్తం 807 కేసులు పరిష్కారమై, ఇరు పక్షాలకు న్యాయం చేకూరిందన్నారు. గ్రామస్థాయిలో ఏర్పడే చిన్నపాటి విభేదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివాదాలను క్షణికావేశాలకు లోనుకాకుండా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. కోర్టు విచారణలతో సంవత్సరాల తరబడి సమయం, ధనం వృథా చేసుకోవడం కంటే లోక్ అదాలత్ ద్వారా వేగవంతంగా, పరస్పర అంగీకారంతో సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా రాజీ పడదగిన కేసుల్లో ఇరుపక్షాలు ముందుకు వచ్చి పరస్పర అవగాహనతో రాజీ కుదుర్చుకోవడం ద్వారా సామాజిక సామరస్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ లోక్ అదాలత్‌లో గృహహింస, మనోవర్తి, చెక్ బౌన్స్, సివిల్ ధావాలు, బ్యాంకు రుణాలకు సంబంధించిన కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు ఎన్. మల్లికార్జునరావు, పి. బాలకృష్ణ, దంతాల ఆనంద్, పెద్దూరి వెంకట నరసయ్య, జూనియర్ న్యాయవాదులు కె. ఉమామహేశ్వరరావు, కీర్తి కార్తిక్, కోర్టు సూపరింటెండెంట్ శ్రీరంగం రామకృష్ణ, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ఇల్లందు-భూపాలపల్లి మధ్య నూతన బస్సు సర్వీస్ ప్రారంభం

**- జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**- తొలి ప్రయాణంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు**



**ఇల్లందు, జూన్ 20, ప్రభాతవార్త:**

ఇల్లందు ప్రాంత ప్రజల రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ ఏర్పాటు చేసిన ఇల్లందు-భూపాలపల్లి నూతన బస్సు సర్వీస్‌ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లందు బస్టాండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జెండా ఊపి నూతన బస్సు సర్వీస్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇల్లందు నుంచి మల్లంపల్లి, ములుగు మీదుగా భూపాలపల్లి వరకు ఈ బస్సు సర్వీస్ నడుస్తుందని తెలిపారు. భూపాలపల్లి, ములుగు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకురావడం హర్షణీయమన్నారు. కొత్త సర్వీస్ ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, సాధారణ ప్రయాణికులకు ప్రయాణ సౌలభ్యం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బస్టాండ్ నుంచి కరెంట్ కార్యాలయం వరకు బస్సులో ప్రయాణించి సర్వీస్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సుభాషిని ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, డిపో మేనేజర్ సుభాషిని, కౌన్సిలర్ మహమ్మద్ జాఫర్, కో ఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భోళ్ల సూర్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దొడ్డ డానియల్, సర్పంచ్ బానోత్ శారద, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి సరూప, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

# హామీ ఇచ్చిన బోరు వేయించిన

**- కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్**

**ఆళ్లపల్లి జూన్ 20 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయ వెంకటేశ్వర్లు పర్యటనలో భాగంగా ప్రభుత్వ వైద్యశాలలో వచ్చే రోగులకు మంచినీళ్ల సదుపాయం కోసం ఇబ్బంది పడుతున్నారని ఇచ్చిన హామీ మేరకు శనివారం స్థానిక సర్పంచ్ వాసం సుస్మిత శ్రీకాంత్ ఆధ్వర్యంలో బోరు వేయించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందుతాయని హామీలో భాగంగానే మంచినీటి బోర్లు ఇందిరమ్మ ఇల్లు ఉచిత బస్సు సౌకర్యం ఇవన్నీ కూడా పేదవాళ్లకే ఉపయోగపడుతున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో గొరిశెట్టి శ్రీనివాసరావు, రామంజి గూడెం సర్పంచ్ మోకాళ్ళ చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలగాని శ్రీను, వెంకట రాములు, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని అడ్డుకోము.. అవినీతిని అరికడతాం

### కౌన్సిల్ సమావేశంలో మహిళా ప్రజాప్రతినిధులకు రక్షణ ఏది ముఖ్యమంత్రి గారు ఇదేనా మీ ప్రభుత్వంలో ప్రశ్నించే మహిళా ప్రజాప్రతినిధులకు గౌరవం..

*వైరా టౌన్ జూన్ 20 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి మేము అవరోధం కాదని మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తాం అవినీతిని అరికడతావని వైరా మున్సిపాలిటీ టిఆర్ఎస్ కౌన్సిలర్లు అన్నారు. శనివారం స్థానిక టిఆర్ఎస్ పట్టణ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు కట్ట స్వరూప రాణి. మాదినేని సునీత, తిరుపతి శివకుమారి. చిలక చిన్న కోటయ్య. దొంతబోయిన వెంకటేశ్వరరావు. కిన్నెర కృష్ణ. నల్లమోతు శైలజ. మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో శుక్రవారం జరిగిన రెండో విడత సాధారణ సమావేశంలో 95 అంశాలను ఒకేసారి ప్రవేశ పడటం పట్ల అభ్యంతరం తెలపడంతో మున్సిపల్ చైర్ పర్సన్ కాపా చంద్రకళ భర్త కాప మురళి కృష్ణ, కౌన్సిల్ సభ్యుల పట్ల అభ్యంతరకరంగా మాట్లాడటం చాలా శోచీయమని ఇలాంటి సంఘటనలో పునరావృతమైతే త్వరలో జరగనున్న సమావేశాలు సైతం అడ్డుకుంటామని అన్నారు. మునిసిపల్ సమావేశం జరుగుతుండగా సమావేశానికి హాజరైన విలేకరులు వెళ్లిపోవాలని కోరటం. అధికారపక్ష కౌన్సిల్ సభ్యుల భర్తలు అక్కడ ఉండి పలు అంశాలపై మాట్లాడుతున్న కౌన్సిలపై మైకు లాక్కోవాలని చెప్పటం తీవ్ర పరిణామంగా తరలించాలని కోరారు.. అదేవిధంగా 12 మంది కౌన్సిల్ సభ్యులు ఉండగా వారికి రక్షణ లేకుండా సమావేశం నిర్వహించిన కమిషనర్ రామచంద్రరావు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇలా మహిళల పట్ల అభ్యంతరకరంగా మాట్లాడటం ఎలాంటి ప్రజాప్రతినిధి కాకపోయినా మున్సిపాలిటీలో పెత్తనం చేలవించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ సీఎం ఆధ్వర్యంలో మహిళలకు పెద్దపీట వేస్తుండగా వైరా మున్సిపాలిటీలో అగౌరవప్రచటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. దీనిపైన వెంటనే స్పందించి మహిళా ప్రజాపితల హక్కులను గౌరవాన్ని కాపాడాలని కోరారు. అదేవిధంగా మున్సిపల్ సమావేశంలో పలు అంశాలు అవినీతి మయంగా ఉన్నాయని వెంటనే వాటిని సవరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు వనమా విశ్వేశ్వరరావు. కట్టా కృష్ణార్జునరావ్. మాజీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు. మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దిల రవి. మాదినేని దుర్గాప్రసాద్ అప్ప సురేష్. మరికంటి శివ. ఏదునూరి శ్రీనివాసరావు. తిరుపతి శ్రీను. కారుకొండ బోస్. కొంగర సుధాకర్. మిట్టపల్లి కిరణ్. నూకల వాసు. నల్లమోతు సురేష్. కట్ట నాగేశ్వరరావు. వాంకుడోత్ వీరన్న. వేముల శివకృష్ణ. భానోత్ శివ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి

### కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విబ్యజ్జ తండా సర్పంచ్

*కారేపల్లి జూన్ 20 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు సమకూర్చిందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని బజ్జ తండా గ్రామ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు అన్నారు. మండల పరిధిలోని బజ్జ తండా గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాలలో శనివారం పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయి పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రభుత్వం పాఠశాలల ఉన్నతికి తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతిరోజు వండి పెట్టాలని సూచించారు . నేడు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు దుస్తులు మధ్యాహ్న భోజనం తోపాటు ప్రతి విద్యార్థికి 21 రకాల వస్తువుల కిట్టును అందజేస్తుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చే నాణ్యమైన విద్యాబోధనను సమకూరుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రయోజనాలను ఆశించి నూతనంగా అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల తో ప్రస్తుతం పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య జ్యోతి హెచ్ఎం వి విజయలక్ష్మి ్మ వి మంగీలాల్ ఏపీసి చైర్మన్ శాంతి తదితరులు పాల్గొన్నారు.



## బదిలీ అయిన కామేపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మనోజ్ కు ఘన సన్మానం

### సేవలు కొనియాడిన ఖాతాదారులు

### మేనేజర్ వృత్తికే మనోజ్ వన్నె తెచ్చారు

### గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు

*కామేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:*

కామేపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో మేనేజర్ గా మూడేళ్ల పాటు పనిచేసి బదిలీ అయిన జి.మనోజ్ ను శనివారం ఖాతాదారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, సెర్ఫ్ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.స్థానిక బ్యాంకులో నిర్వహించిన కార్యక్రమంలో మేనేజర్ గా మూడేళ్ల పాటు బాధ్యత యుతంగా సమర్థవంతంగా విధులు నిర్వహించి ఖాతాదారులకు విశిష్ట సేవ లు అందించి బ్యాంకు సమగ్ర అభివృద్ధికి,బ్యాంకు లాభాల బాటలో పయనించేందుకు ఎనలేని విధంగా సేవలు అందిం చారని కొనియాడుతూ శాలువా కప్పి సత్క రించారు.రంగారెడ్డి రీజియన్ తూప్రాన్ బ్రాంచ్ మేనేజర్ గా బదిలీ కావడంతో మేనేజర్ మనోజ్ ను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.మేనేజర్ వృత్తికి ఆయన వన్నెతెచ్చారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు కే.చంద్రశేఖర్, పి.భవాని, క్యాషియర్ ఎస్. వెంకటేశ్వరరెడ్డి, బ్యాంకు ఉద్యోగి టీ.యుగంధర్ సింహ, ఆర్కే పురం సర్పంచ్ అజ్మీర ద్వాలి చిన్న నాయక్, ఖాతాదారులు, గ్రామ పెద్దలు భాగం రంగారావు, కొనకంచి శంకర్ రావు, మల్లెంపాటి శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి రాము, దీవెల రంగయ్య,కొమ్మినేని సత్య నారాయణ, పేరసాని వెంకటేశ్వర్లు, మోసం యుగంధర్, ప్రేమ్,సి సి బి.చైతన్య,కర్లపాటి రాజు,అజ్మీర మాన్సింగ్, అజ్మీర సుశీల, బొందల నాగమణి తదితరులు పాల్గొని మేనేజర్ మనోజ్ ను ఘనంగా స న్మానించి వీడ్కోలు పలికారు.



## సమాచారం తెలిపి సహకరించండి

### విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలుతస్మాత్ జాగ్రత్త

### కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు

*కామేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పరిధిలోని గ్రామాల లో ఇంటి పక్కన లేదా వ్యవసాయ భూమి లో కరెంటు తీగలు ఏమైనా తెగిపడిపో యి ఉంటే విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ కు సమాచారం అందించి ప్రజలు సహకరిం చాలని కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసు లు శనివారం కోరారు.గాలి వానల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.కొత్తలింగాల సబ్ స్టేషన్ 8712483571పొన్నేకల్ సబ్ స్టేషన్ 8712483580కామేపల్లి సబ్ స్టేషన్ 8712483574ముచ్చెర్ల సబ్ స్టేషన్ 8712483579టోల్ ఫ్రీ 180042500281912 లకు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని ఆయన కోరారు.






## నూతన వధూవరులను ఆశీర్వదించిన..భానోతు మనీషా లక్ష్మి.

*ఏన్కూరు,జూన్ 20,ప్రభాత వార్త:*

వివాహ మహోత్సవం వేడుక అనేది రెండు మనసులు మధుర కలయిక..రెండు కుటుంబాల అనుబంధాల సంగ మం..మంగళ వాయిద్యాల నడుమ..మంత్రోచ్ఛరణల శుభ ఘడియలో..రెండు మనసులు ఒకటయ్యే వేళ..రెండు హృదయాలు స్పందించే వేళ..మూడుముళ్ల బంధం..వందేళ్ల



అనుబంధం..పెళ్లంటే పచ్చని పందిరి..మేళతాళాలు.. మూడుముళ్లు..ఏడడుగులు..ఆప్యాయత..అనురాగాల కలయిక..సృష్టిలో అత్యంత పవిత్ర మైనది వివాహ బం ధం..మండల పరిధిలోని ఎర్రబోడు తండా గ్రామానికి చెందిన భూక్యా వీరన్న..సుజాత దంపతుల కుమార్తె రాజేశ్వ రి..బద్రు నూతన దంపతుల వివాహ మహోత్సవం లచ్చగూడెం గ్రామంలోని శ్రీనివాస కళ్యాణ మండపం నందు అం గరంగ వైభవంగా జరిగింది.ఈ వివాహ మహోత్సవానికి వైరా నియోజక వర్గ బిఆర్ఎస్ నాయకురాలు బానోతు మనీషా లక్షి ్మ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.నూతన దంపతులు ఒక్కరి నొక్కరు అన్యోన్యంగా ఉం డాలని ఆమె ఆకాంక్షి ంచారు.నూతన దంపతులకు చిరుకానుక అందజేసి శుభాకాంక్షలు తెలి పారు.వివాహ మహో త్సవ వేడుకలో ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా మనిషా లక్షి ్మ పలకరించారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ జారా సాం బయ్య, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు,మల్లెంపాటి మాధవ రావు, అజ్మీర రైలు,గణేశుల బాబు,చిట్టి మోతుల నరసింహారావు, ముత్త య్య, పుల్లయ్య, బుల్లయ్య,శివ, ఆలియా,బిఆర్ఎస్ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఎంతో కాలంగా మూతపడ్డ బండిపాడు పాఠశాల

### స్థానిక సర్పంచ్,ఎంఈఓ సహకారం తో మళ్లీ తిరిగి ప్రారంభం

*కామేపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:*

విద్యార్థులు లేక ఎంతో కాలంగా మూతపడిన బండిపాడు ప్రాథమిక పాఠశాల స్థానిక సర్పంచ్,ఎంఈఓ సహకారంతో తిరిగి శనివారం ప్రారంభమైంది.అందుకు సం బంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.కామేపల్లి మండలం రుక్కితండా పంచా యతీ పరిధిలోని బండిపాడు ప్రాథమిక పాఠశాల కొన్నేళ్లుగా విద్యార్థులు లేక మూత పడింది.రుక్కితండా గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ఇటీవల ఎన్నికైన గుగులోత్ రమాదేవి రవి సొంత గ్రామం బండిపాడు కావడంతో ఆమె చొరవ తీసుకోవడంతో మండల విద్యాశాఖాధికారి జి.వెంకట్ ,కాంప్లెక్స్ హెచ్ఎం పి.జ్యోతి ఆ గ్రామానికి చెందిన యువకులు,వార్డు మెంబర్లు గ్రామంలో తిరిగి పిల్లలను ప్రభుత్వ పాఠ శాలకు పంపాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఈ గ్రామానికి చెందిన విద్యార్థులను ఇతర ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా విద్యార్థుల తల్లిదండ్రులలో చైతన్యం తీసుకొచ్చి గ్రామ పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు పట్టుదలతో కృషి చేశారు.ఈ పాఠశాలకు డిప్యూటేషన్ పై ఉపాధ్యాయుడు పి.రాములు ను నియమించారు.ఆయన ఇకపై బండిపాడు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తారని ఎంఈఓ తెలిపారు.గ్రామం లోని బడి ఈడు పిల్లలందరిని పాఠశాలకు పంపించాలని సర్పంచ్,ఎంఈఓ విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.తల్లిదండ్రులు స్పం దించారని పాఠశాలకు అవసరమైన విద్యుత్, ఫ్యాన్లు,మంచినీరు, మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నాయని వారు తెలి పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎండి ఫజల్, సిఆర్ పి ఎల్.చం దులాల్,వార్డు మెంబర్లు గుగులోతు మంగ్యా, జి. కిషన్ ,గ్రామ పెద్దలు జె.వెంకట్రామ్, లాల్ సింగ్ యువకులు,విద్యార్థుల తల్లిదండ్రులు, పంచాయతీ సిబ్బంది మేకల మల్లికార్జున్,వెంకట్ నారాయణ తదితరు లు పాల్గొన్నారు.



## అభివృద్ధికి అడ్డుపడుతున్న ప్రతిపక్షాలు...

**- ప్రతిపక్షాల విమర్శలు తిప్పి కొట్టిన ఎమ్మెల్యే....**

**సత్తుపల్లి జూన్ 20 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలం బుగ్గపాడు ఫుడ్ పార్క్ భూవివాదం పై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలు లనుస్పందించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్లు క్యాంపు కార్యాలయం లో విలేకరుల సమావేశంలో ప్రతిపక్షాలు తీరు పట్ల తీవ్రస్థాయిలో మండిపడ్డారు.బుగ్గపాడు ఫుడ్ పార్క్ విషయంలో ఎవ్వరికి తోచినట్టు వారు ఇష్టానూసారంగా మాట్లాడటం పద్ధతి కాదని ప్రజల ఉపాధికోసం ఏర్పాటు చేసిన ఫుడ్ పార్క్ అని వారన్నారు.ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫుడ్ ఫార్క్ మూత పడిపోతే మన ప్రభుత్వం హయంలో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో మళ్ళీ తిరిగి ప్రారంభించాం.బుగ్గపాడు లో 660 కోట్ల పాజెక్ట్ తో రోయ్యాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కు కృషీ చేశారని,ఇక్కడ పరిశ్రమలు పెట్టాటానికి ఎవ్వరు ముందుకు రాకపోవటంతో దీపక్ నెక్స్ జెన్ కంపెనీ ముందుకు వచ్చింది అని వారన్నారు.పది సంవత్సరాల నుండి పాడుబడి బోయిన ఫుడ్ పార్క్ ను అభివృద్ధి దశలో నడుపుతున్నందుకు ప్రతిపక్షాలవారుసహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతు లు వారికి హితువు పలికారు.ఫుడ్ పార్క్ ఏర్పాటు కోసం 2008 నుంచి 2014



వరకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూసేకరణ జరిగింది. 61.13 ఎకరాల విస్తీర్ణంలో మెగా ఫుడ్ పార్క్ ఏర్పాటు చేశారు. రూ 650 కోట్లతో ఏర్పాటు చేసిన దీపక్ నెక్స్ జెన్ కంపెనీ ద్వారా మూడు వేల మంది కి ఉపాధి కలుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహ్నా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, మండల,పట్టణ ,పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ,గాది చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, పింగళి సామ్యూల్, కౌన్సిలర్స్ తోట సుజలరాణి, దూదిపాల రాంబాబు, తదితరులుతో పాటు పార్టీ నాయకులు ఉన్నారు.

## మారేస్ మృతికి మాజీ మున్సిపల్ చైర్మన్ సంతాపం...

**సత్తుపల్లి జూన్ 20 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్ 14 వార్డు కి చెందిన బిఆర్ఎస్ నాయకులు వేముల మారేష్ అనారోగ్య కారణంగా శనివారం మరణించారు .విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్, 14వ వార్డు కౌన్సిలర్ కూసంపూడి మహేష్ , మారేష్ స్వగృహానికి వెళ్లిపార్థివ దేహానికిపూలమాలవేసి ఘనంగానివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చారు .వీరితో పాటు 12 వ వార్డు కౌన్సిలర్ జొన్నలగడ్డ లత విజయ్ కుమార్ , మాజీ కౌన్సిలర్లు అద్దంకి అనిల్ కుమార్ , చాంద్ పాషా , గుండ్ర రాఘవేంద్ర 14 వార్డు బిఆర్ఎస్ నాయకులు కార్య కర్తలు ఉన్నారు.



## సింగరేణిలో యోగ కార్యక్రమం..

**సత్తుపల్లి జూన్ 20 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణి ఏరియాలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో యోగ శిక్షణకార్యక్రమం శనివారం నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ కార్యాలయం, జేవిఆర్ ఓసి లో నిర్వహించగా జె.వి.ఆర్ , కిష్టారం ప్రాజెక్టు అధికారులు ఎన్విఆర్ ప్రహ్లాద్, సునీల్ వర్మ,, ఎస్ ఓ టు జి ఎం బొల్లాం శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గోగడ రమేష్, యోగా శిక్షకులు చల్లగుండ్ల అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎంచింతల శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా వలన ఒత్తిడికి లోనుగానిమనస్సు,ఆరోగ్యవంతమైన జీవితంలో శరీరం, ఆనందమయ జీవితం, సహకార ధోరణి, భావోద్వేగ ల పై



నియంత్రణ తో పాటు ఊపిరి తిత్తుల సామర్థం పెరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాలని అన్నారు. శ్రీ రామకృష్ణ యోగా సమితి స్థాపించి గత 28 సంవత్సరాలుగా ఉచిత యోగా శిక్షణ ఇస్తున్న చల్లగుండ్ల అప్పారావు ను జనరల్ మేనేజర్ ప్రాజెక్టు అధికారులు సత్కరించారు.

## మోసం చేసిన ఎరువుల దుకాణం దారుడు..

**- ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేసిన బాధితులు....**

**సత్తుపల్లి జూన్ 20 ప్రభాతవార్త :**

గ్రామంలో వ్యాపారం చేసుకుంటూ పేరు సంపాదించుకున్న వ్యక్తి కదా అని అడిగిన వెంటనే డబ్బులు ఇచ్చాం, ఇచ్చిన డబ్బులుకి హామీగా ప్రాంసరీ నోట్లు కూడా రాసిచ్చారు మా డబ్బులు కోసం షాప్ వద్దకువెళ్లి పరిశీలించగా గ్రామం విడిసి దుకాణదారుడు పరారైనట్లు తెలిసింది. మమ్మల్ని అందరినీ నమ్మించి మా దగ్గర డబ్బులు తీసుకున్న ఎరువుల దుకాణం దారుడు ముల్లంగి సాంబశివారెడ్డి పై చర్యలు తీసుకోవాలని గంగారం గ్రామానికి చెందిన బాధితులు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా నాగమణి దయానంద్, సబ్ రిజి స్టార్ కిరణ్ కుమార్ కు శనివారం వేరువేరుగా కలిసి ఫిర్యాదు చేశారు. గ్రామంలో రామకృష్ణ ట్రేడర్స్ పేరుతో ఎరువు లా దుకాణం నిర్వహిస్తున్న ముల్లంగి సాంబశివరెడ్డి నీ తాము ఇచ్చిన డబ్బులు అడుగుతుండగా డబ్బులు ఎగ్గొట్టే విధంగా తనకున్న ఆస్తి వివరాలను కోర్టులో ఐపీ పెట్టే విధంగా సమర్పించే, అట్టి ఆస్తులను ఎవరికి



తెలియకుండాఅమ్ముతున్నాడని, గంగారం బాధితులైన మోరంపూడి ఇందిరా ,గువ్వల పద్మారెడ్డి, తేజావత్ నాగేశ్వరరావు, వంకదారు వాసుదేవరావు, ఓరుగంటి వెంకటేశ్వరావు, కోలగట్ల చెన్నారావు, మాలికల రాంబాబు, డాక్టర్ జనార్దన్ ,తదితరులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు. నమ్మించి మా దగ్గర డబ్బులు తీసుకుని మమ్మల్ని మోసం చేయాలని చూస్తున్నాసాంబశివారెడ్డివానిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## మున్సిపాలిటీ కార్మికుల రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: ఏఐటీయూసీ

**కల్లూరు, జూన్ 20, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాలుగో రాష్ట్ర మహాసభలు ఈనెల 23, 24 తేదీలలో హైదరాబాద్ లోని కాటేదాన్ రాజేంద్రనగర్ గ్రేటర్ హైదరాబాద్ లో జరుగు మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కల్లూరు లోని మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో మహాసభ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యల మీద నిరంతరం ఏఐటిసి నాయకత్వన పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీలలో సుమారుగా 90000 మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎన్ ఎమ్ ఆర్ పిక్స్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగులు కార్మికులు పనిచేస్తున్నారని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వ్యవస్థ దోపిడి వ్యవస్థ దుర్మార్గపు శ్రమ దోపిడీ విధానం రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎన్ ఎమ్ ఆర్ ఫిక్స్ పే కార్మికులకు కార్మికులను పర్మినెంట్ చేయాలని రెండవ పిఆర్సి లో కనీస వేతనం 26,000 నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించి ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలని రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు ఎనిమిది గంటల పని దిన విధానాన్ని అమలుపరచాలని పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు పండుగ మరియు వారాంతపు సెలవుతో కూడిన సెలవులు అమలు



చేయాలని తదితర డిమాండ్లతో ఈ రాష్ట్ర మహాసభ లో నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మికుల జిల్లా కార్యదర్శి వజీర్ మియా, కార్మిక సంఘ నాయకులు మణిరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## వేశ్య కాంతల చెరువు ఆక్రమణలుపై సర్వే..

**- 13, 19, సర్వే నెంబర్లుపై ముమ్మర సర్వే..**

**సత్తుపల్లి జూన్ 20 ప్రభాతవార్త:**



సత్తుపల్లి పట్టణ వేశ్య కాంతల చెరువు ఆక్రమణకు గురైన ప్రదేశాలను గుర్తించే పనిలో నీటిపారుదుల, రెవిన్యూ శాఖల అధికారులు వేరువేరుగా తమ సరిహద్దులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. కోట్ల రూపాయల విలువైన భూములు, కొందరుఆక్రమణ దారుల చేతిలో బందీగా అయ్యాయని ఇటీవల వార్త దినపత్రికలో కథనాలు ప్రకటించడం జరిగింది. ఈ కథనాలకి రెవెన్యూ శాఖ మంత్రి పొంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, స్పందించి అయ ప్రదేశాలను చూడడమే కాకుండా ఆక్రమణదారులను తొలగించాలని జిల్లా కలెక్టర్ కుఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ భూములు ఆక్రమణ విషయంలో గత కొన్ని సంవత్సరాల నుంచి అనుభవించటాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్లు సైతం అట్టి భూముల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విధంగా గట్టి పట్టుదలతో ఉన్నారు. చెరువు ,బయట, బేతుపల్లి, కాలువ ప్రాంతాలను నీటిపారుదల శాఖ అధికారులు ఫుల్ ట్యాంక్ లెవెల్(ఎఫ్టిఎల్) ప్రదేశాలను గుర్తిస్తున్నారు. అదేవిధంగా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ పున్నం సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వే నంబర్లు 13, 19, లను సరిహద్దులను సర్వేయర్లు తిరుపతయ్య, నాగు, జిపిఓ నాగేశ్వరరావు లు గత రెండు రోజుల నుంచి గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. సర్కారు భూముల అక్రమంలో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుని చేతిలో సర్వేనెంబర్ 13 లో 14 ఎకరాల రెండు కుంట లను తెలివిగా వారి అనుచరులు 17 మంది పేరుతో ఆక్రమించుకొని ఆరేళ్ల నుంచి అనుభవిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా కొందరు నివాస గృహాలు , షాపింగ్ కాంప్లెక్స్ లు,కోళ్లఫారాలు, నిర్మించుకొని అనుభవిస్తున్నారని ప్రజలు, ప్రజాసంఘాలు ,నుండితీవ్రంగా ఆరోపిస్తున్నారు. ఇట్టి ఆక్రమణ లనుసైతం తొలగించే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. అధికారులు చివరిదాకా చిత్తశుద్ధితో పనిచేసి ఆక్రమనదారుల నుంచి తొలగించి అట్టి విలువైన భూమి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు పంపిణీ చేస్తే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ల కృషి ఫలితం చరిత్రలో నిలిచిపోనుంది అని ప్రజలు, ప్రజాసంఘాలు, వారు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## బాధిత కుటుంబాలకు 'పీఎస్ఆర్' భరోసా

**44 కుటుంబాలకు ..10వేల చొప్పున ఆర్థిక సహాయం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనతో ట్రస్ట్ వితరణ**

*ప్రభాత వార్త ఖమ్మం రూరల్ :*

మున్సిపాలిటీ పరిధిలో గత నెల మరణించిన వ్యక్తుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కొండంత అండగా నిలిచింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని



అనిత, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శనివారం బాధిత కుటుంబాలను నేరుగా కలిసి ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 44 కుటుంబాలకు ఒక్కో ఇంటికి ..10,000 చొప్పున నగదును పంపిణీ చేశారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న తమను ఆదుకునేందుకు మంత్రి పొంగులేటి, ట్రస్ట్ ప్రతినిధులు ముందుకు రావడంపై బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏదులాపురం మున్సిపాలిటీ అధ్యక్షుడు బానోత్ కిశోర్, స్థానిక కౌన్సిలర్లు బుర్ర మహేష్, బానోత్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర అశోక్ నాయక్, గోనె భుజంగ రెడ్డి, వెంపటి రవి, వీరా రెడ్డి, మహేష్, భద్రకాళి, నూకల రామ్ మోహన్ రెడ్డి, రంజిత్ నాయక్, వెంకట నారాయణ, సాయి, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

## మానసిక వికలాంగుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆత్మ సంతృప్తి నిచ్చింది..

**బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**

*కూసుమంచి, జూన్ 20 (ప్రభాతవార్త ) : ;;*

మానసిక వికలాంగుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందని బిజెపి జిల్లా నాయకులు, కూసుమంచి 8వ వార్డు సభ్యులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి



మాట్లాడుతూ కూసుమంచి మండల కేంద్రంలో మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో పిల్లల మధ్య శనివారం జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలోని పిల్లలకు పండ్లు అందచేసి వారి చేత కేక్ కట్ చేయడం జరిగిందన్నారు. పిల్లల యోగ క్షేమాలు తెలుసుకొని, ప్రభుత్వం నుండి వారికి అందుతున్న సహాయం గురించి వాకబు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి ఇంకా మెరుగైన సహాయం కోసం, మెరుగైన వసతులు కల్పించడం కోసం తన వంతు కృషి చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్, నాయకులు ఆదెపు శివ, దామళ్ళ కోటి, మంద చంద్రశేఖర్ గౌడ్, బద్దం వెంకటరెడ్డి, పిట్టల వేణు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేద మహిళకు కుట్టు మిషన్ వితరణ

*నేలకొండపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:*

రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి ద్వారా మంజూరైన కుట్టు మిషన్ ను నేలకొండపల్లికి చెందిన నిరుపేద మహిళ మన్నె శశికళకు శనివారం స్థానిక సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాల నందు నేలకొండపల్లి ఎంఈఓ బి.చలపతిరావు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బి.చలపతిరావు మాట్లాడుతూ కుట్టు మిషన్ ద్వారా జీవనోపాధిని పెంపొందించుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీఓ యం.శ్రీనివాసరావు, సింగారెడ్డిపాలెం ప్రభుత్వ పాఠశాల రిటైర్ట్ హెడ్మాస్టర్ హరి శ్రీనివాసరావు, సింగారెడ్డి పాలెం ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలేరులో ఇరిగేషన్ ఎంప్లాయిస్ సర్వసభ్య సమావేశం విజయవంతం

*కూసుమంచి, జూన్ 20 (ప్రభాతవార్త ) :*

టీఎన్జీయూస్ ఆధ్వర్యంలో నీటిపారుదల శాఖ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం శనివారం పాలేరులో ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవో ఇరిగేషన్ ప్రాజెక్టు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న మండల సమావేశాల్లో భాగంగా కూసుమంచి మండల ఇరిగేషన్ సమావేశం పాలేరు క్రస్ట్ గేట్ల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో



కూసుమంచి మండల ఇరిగేషన్ సబ్ డివిజన్ కు చెందిన సిబ్బంది అందరూ అధిక సంఖ్యలో హాజరైనట్లు మండల బాధ్యులు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నుండి వచ్చిన జిల్లా యూనియన్ నాయకులు ఈ సబ్ డివిజన్లో సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యలపై క్షుణ్ణంగా అడగడం జరిగింది. ప్రధానంగా ఔట్సోర్సింగ్ సిబ్బంది గత ఆరు నెలల నుండి శాలరీలు రాకపోవడంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా నాయకత్వ దృష్టికి తీసుకుని రావడం, జిల్లా నాయకత్వం చేస్తున్న కృషిని కూడా సిబ్బంది అభినందించడం జరిగినది. అనంతరం జిల్లా నాయకులు మాట్లాడుతూ వచ్చే నెల ఫస్ట్ వరకి సిబ్బంది జీవితబత్యాలు పడే అవకాశం ఉన్నందున ఎవరు కూడా తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ఒకవేళ ఈసారి కూడా మధ్య పెడితే ఈ విషయాన్ని జిల్లా టీఎన్జీవో, నాయకత్వానికి, టీజీవో రాష్ట్ర నాయకత్వానికి తీసుకువెళ్లి రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ పై ఇక్కడ ఉన్న ముగ్గురు మంత్రులపై తీవ్ర ఒత్తిడి తీసుకొని భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక బద్ధంగా ఎజెండా ప్రకారం అమలు చేద్దామని అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు తెలియజేయడం జరిగినది. దీనికి వారందరూ కూడా హర్షత్వనాల మధ్య సంఘీభావం తెలియజేశారు. ఇరిగేషన్ వారికి ఇళ్ల స్థలాల విషయమై కూడా ఈ సందర్భంగా ముగ్గురు మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి మన ప్రయత్నాలు కొనసాగిద్దామని జిల్లా నుండి వచ్చిన నాయకత్వం తెలియజేయడం జరిగింది. ఈ సబ్ డివిజన్లో కనీసం ఒక్క వర్క్ ఇన్స్పెక్టర్ కూడా లే కపోవడంతో పదవ తరగతి పాస్ అయిన లస్కర్ సిబ్బందికి వారికి లుక్ ఆఫ్టర్ డ్యూటీస్ పద్ధతిన వర్క్ ఇన్స్పెక్టర్ పోస్టులు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ అధ్యక్షులు బజ్జూరి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమపొంగ శ్రీనివాస్, కోశాధికారి ఈశ్వర్, బహదూర్ అసోసియేట్ ప్రెసిడెంట్ తకె పాండ సురేష్, ఆఫీస్ ఇంచార్జ్ నూరిబాబు, డివిజన్ కోశాధికారి తెలగపాటి వెంకన్న, మండల సబ్ డివిజన్ బాధ్యులు ఉల్లోజు వెంకన్న, ఇంకా మండల నాయకులు బతుల వీరబాబు, గోపి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ బదిలీ

*నేలకొండపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:*



నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై పి.సంతోష్ ఖమ్మం సిసిఆర్ బికి బదిలీ అయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని బోడు పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ఎస్సై పోలిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇక్కడి పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఈ మేరకు పోలీసు ఉన్నతాధికారులు శనివారం బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు.







## నేలకొండపల్లి మండల బీఎస్పీ అధ్యక్షుడుగా బొడ్డు బాబురావు ఎన్నిక

*నేలకొండపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:*

బహుజన్ సమాజ్ పార్టీ నేలకొండపల్లి మండలం అధ్యక్షుడుగా పైనంపల్లి గ్రామానికి చెందిన బొడ్డు బాబురావు ఎన్నిక అయ్యారు. అనేక సేవా కార్యక్రమాలను చేస్తూ పేద ప్రజలకు బొడ్డు బాబురావు అండగా నిలిచారు. సెక్టార్ అధ్యక్షుడిగా,.మండల ప్రధాన కార్యదర్శిగా అంచెలంచెలుగా ఎదిగిగారు. బొడ్డు బాబురావు సేవలను గుర్తించిన బీఎస్పీ పార్టీ అధిష్ఠానం మండల అధ్యక్షులుగా బొడ్డు బాబురావును నియమించింది. బొడ్డు బాబురావు నియామకం పట్ల బీఎస్పీ పార్టీ



నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జి బుర్ర ఉపేంద్ర సాహు, జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పల్లెపొంగు విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల నాగరాజు, ఉపాధ్యక్షుడు రామయ్య, జిల్లా కార్యదర్శులు బి.ఉపేందర్, కారుమంచి నాగరాజు, కోటయ్య, సతీష్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన చెన్ను వెంకటరమణ

*కూసుమంచి జూన్ 20 (ప్రభాతవార్త ) :*

కూసుమంచి మండల కేంద్రానికి చెందిన బాణాల పరబ్రహ్మచారి నిర్మల దంపతుల కుమారుడు విక్రమ్ చారి ఉదయశ్రీ వివాహం శనివారం మండలంలోని స్టార్ గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ



కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, కూసుమంచి గ్రామ ఉప సర్పంచ్ చెన్ను వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై నూతన దంపతులను అక్షి తలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభ ముహూర్తాన ఒక్కటవుతున్న శుభవేళ నూతన జంట నిండు నూరేళ్ళు కలిసి జీవించాలని, దాంపత్య జీవితం సంతోషంగా సాగాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో బుర్ర వెంకటేష్, చంద్రు యశ్వంత్ రెడ్డి, కొక్కిరేణి మహేష్, కన్నెబోయిన బాబు, చెన్న భరత్, కట్ల పవన్, మక్కపల్లి వినయ్, ఆళ్లగడప సాగర్, వంశీ, హబీబ్, దార ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన రాజేశ్వరి

*అన్నపురెడ్డిపల్లి, జూన్ 20, ప్రభాతవార్త:*

అన్నపురెడ్డిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఉద్యోగ



బాధ్యతలను ధరావత్ రాజేశ్వరి స్వీకరించారు. వైరాలో మండల పంచాయతీ అధికారిణిగా విధులు నిర్వర్తించిన రాజేశ్వరి. ఎంపీడీవోగా ఉద్యోగన్నతిని పొంది. అన్నపురెడ్డి పల్లి మండలంకు శనివారం వచ్చారు. ఎంపీడీవోగా అదనపు విధులు నిర్వర్తించిన ఎస్సీ సత్యనారాయణ. ములకలపల్లి మండలంకు బదిలీ అయ్యారు. ఎంపీడీవో రాజేశ్వరి కు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది అభినందనలతో శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపాలిటీలో రిహానా కమల్ మార్క్

**“రూ22 కోట్లతో పరుగులు పెట్టిస్తున్న అభివృద్ధి పనులు**

**ఓడిన వార్డుల్లో సైతం ఆగని అభివృద్ధి**

**పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు**

**సత్తుపల్లి జూన్ 20 ప్రభాతవార్త**

సత్తుపల్లి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల లో అభివృద్ధి పనులువేగంగాజరుగుతున్నాయి. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్ ల సహాయ సహకారాలతో మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రిహానా కమల్ పాష, నేతృత్వంలో పాలకవర్గం మున్సిపాలిటీలోని అభివృద్ధి పనులు పై దృష్టి పెట్టింది. మున్సిపాలిటీలోని 23 వార్డులలో రూ 22 కోట్ల రూపాయలతో సైడ్ డ్రైన్స్, సిసి రోడ్లు, కమ్యూనిటీ హాలు, పనులు నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు మున్సిపాలిటీ పాలకవర్గం చేపట్టింది. రానున్న వర్షాకాలం దృష్ట్యా ఈ లోపు లోనే ఈపనులన్నీ త్వరగా పూర్తి చేయాలని చైర్పర్సన్ మహమ్మద్ రిహానా కమల్ పాషా ప్రత్యేక దృష్టి పెట్టారు. మున్సిపల్ చైర్మన్ గిరి అదిష్టించిన దగ్గర్నుండి మున్సిపాలిటీలో అన్ని వార్డులలో ప్రజల మధ్యఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ అభివృద్ధి పనులు చేయించడంలో తనదైన శైలిలో మున్సిపాలిటీలో చైర్ పర్సన్ రిహానా కమల్ పాష మార్క్ చూపిస్తున్నారు.

**పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు..**

**చైర్ పర్సన్ ,వైస్ చైర్ పర్సన్... సత్తుపల్లి**






నిర్మాణం పూర్తయిన సిసి రోడ్



సైడ్ వాల్స్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మున్సిపాలిటీలోని 23 వార్డులలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ల సహాయ సహకారులతో రాజకీయ పార్టీలకతీతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నా మని మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్ పర్సన్, రిహానా కమల్ పాషా, బొంతు సుమలత వేణులు ప్రభాతవార్తకు తెలిపారు. మున్సిపాలిటీలోని 23 వార్డులలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి యు ఎఫ్ ఐ డి సి) ఏడు కోట్ల రూపాయలు నిధులతో, నగర అభివృద్ధి నిధులు 15 కోట్ల రూపాయలతో, సైడ్ డ్రైన్స్, సిసి రోడ్లు ,కమ్యూనిటీ హాల్, నిర్మాణాలు చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. ప్రతి వార్డుకి రాజకీయ పార్టీలకు అతీతంగా 20 నుంచి 30 లక్షల వరకు పనులు చేపట్టడం జరిగిందని, ఇట్టి నిర్మాణ పనులు చరవేగంగా జ ర ు గ ు త ు న్నా య ు ని తెలిపారు. అభివృద్ధి పనులు విషయంలో ఓటమి చెందిన వార్డులు సైతం మొదట ప్రాధాన్య తనిస్తూ వదిలి పెట్టకుండా మిగతా వార్డులతో సమానత్వంతో అట్టి వార్డుల్లో కూడా పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఓటమి చెందిన 20 వ వార్డులో సైతం 30 లక్షల రూపా యల అంచనా వ్యయంతో పనులు మంజూరు చేసి కొన సాగిస్తున్నట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లా సహకారంతో మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అభివృద్ధిలో నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని కృషితో నిరంతరం శ్రమిస్తున్నామని రిహానా కమల పాష, బొంతు సుమలత వేణులు తెలిపారు.



# అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలి

**జిల్లా రెవెన్యూ అధికారి రాంమూర్తి**

**24 గంటల పాటు మూడు షిఫ్టుల్లో కంట్రోల్ రూమ్ సేవలు**

**అత్యవసర సమయాలలో టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు కాల్ చేయాలి**

**భారీ వర్షాలు, ఇతర అత్యవసర పరిస్థితులపై తక్షణ స్పందన**

**ఖమ్మం, జూన్ 20, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కలెక్టరేట్ లో జిల్లా కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి సి.హెచ్. రాంమూర్తి శనివారం తెలిపారు. జిల్లా కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు మూడు షిఫ్టుల్లో నిరంతరాయంగా పని చేస్తుందని అన్నారు. భారీ వర్షాలు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలు, తదితర అత్యవసర పరిస్థితుల సమాచారాన్ని ప్రజలు వెంటనే కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 1077 లేదా మొబైల్ నంబర్ 9063211298 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని తెలిపారు. అలాగే వ్యవసాయానికి సంబంధించి జిల్లాలో నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువుల విక్రయాలు, ఇతరాలపై కూడా ప్రజలు కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి కాల్, ఫిర్యాదును నమోదు చేసి సంబంధిత శాఖలకు వెంటనే సమాచారం అందజేసి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సి.హెచ్. రాంమూర్తి కోరారు.

# నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

**నీట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు**

**పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, జూన్ 20 ప్రభాతవార్త:**

ఆదివారం నిర్వహించనున్న నీట్ పరీక్షకు సంబంధించి జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరిశీలనలో భాగంగా జిల్లాలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాలైన టీజీఎస్‌డబ్ల్యూఆర్ బాలికల పాఠశాల మరియు జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల పాల్వంచ, శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కొత్తగూడెం, సింగరేణి ఉమెన్స్ కళాశాల కొత్తగూడెంలలో కలెక్టర్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ కౌంటర్లు, బయోమెట్రిక్ ధృవీకరణ కేంద్రాలు, పరీక్షా గదులు, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, స్ట్రాంగ్ రూమ్ నిర్వహణ, జామర్ల ఏర్పాటు, అలారాలు, గోడ గడియారాలు తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. పరీక్షల



నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న నీట్ పరీక్షకు మొత్తం 1,128 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్163 అమల్లో ఉంటుందని అన్నారు . పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్, ఇంటర్నెట్ కేంద్రాలను పరీక్షా సమయాల్లో మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉదయం 11 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించడం జరుగుతుందని, అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, కాలిక్యులేటర్లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురావద్దని అభ్యర్థులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధం, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు సహా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించామని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొనే అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో విధులు నిర్వర్తించి పరీక్షలను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, తాసిల్దార్లు ధారా ప్రసాద్, పుల్లయ్య, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలి

**- మణుగూరు ఏరియా జీ ఎం కు ఏఐటీయూసీ వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 20:**

మణుగూరు ఏరియాలోని పీకే ఓసీ డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని, మణుగూరు ఓసీపీ మూసివేయకముందే ఎక్స్టెన్షన్ అనుమతులు తేవాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) ఆధ్వర్యంలో శనివారం ఏరియా జీ ఎం దుర్గం రామచందర్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి కవ్వై. రామ్‌గోపాల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎంఎండీఆర్ చట్టం వల్ల దేశంలోని బొగ్గు బ్లాకులు ప్రైవేటు పరమవుతున్నాయని, నాడు రాష్ట్రంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం దీనికి మద్దతు తెలపడం వల్లే నేడు మణుగూరు పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్ వేలానికి వచ్చిందని అన్నారు. ఈ బ్లాక్‌ను ప్రైవేటుకు అప్పగిస్తే ఇక్కడ పనిచేస్తున్న 2,400 మంది సింగరేణి కార్మికులు, 3,000 మంది కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధి దెబ్బతింటుందని, కార్మికులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుందని అన్నారు. మణుగూరు 170 యాక్ట్‌లో ఉన్నందున కేవలం



ప్రభుత్వ రంగ సంస్థ ద్వారానే బొగ్గు తీయాలని అన్నారు. సేవ్ మణుగూరుఖి నినాదంతో ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్‌మెంట్ల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు నిరసన తెలిపి నట్లు పేర్కొన్నారు. ఈ పోరాటంలో భాగంగా ఈ నెల 22, 23 తేదీలలో చేపట్టే నిరాహార దీక్షల కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు హాజరవుతున్నారని తెలిపారు. కార్మికులు, పట్టణ ప్రజలు, మేధావులు, వ్యాపారులు, అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు ఈ ఖిసేవ్ మణుగూరుఖి పోరాటాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియాఏ ఐ టీ యూ సీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించాలి

**- బిఆర్ఎస్ పార్టీ డిమాండ్**

**పినపాక,ప్రభాత వార్త,జూన్ 20:**

రైతులు ఎదుర్కొంటున్నా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లో గల పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి మాట్లాడుతూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఎరువుల పంపిణీలో యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి సకాలంలో రైతులకు ఎరువులు అందించాలని కోరారు. రైతులు పండించే అన్ని రకాల ధాన్యం ను ప్రభుత్వం కొనుగోలు చేసి,కొనుగోలు ఆంక్షలను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు.రైతుబంధు నిధులను రైతులందరికీ వర్తింపజేసి,రైతుభీమా ప్రీమియాన్ని పూర్తిస్థాయిలో



చెల్లించి పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలన్నారు.కార్యక్రమంలో సహకార సంఘ చైర్మన్ రవి శేఖర్ వర్మ,మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య,సీనియర్ నాయకులు వాసు బాబు,పోలిశెట్టి సత్తిబాబు,బత్తుల వెంకటరెడ్డి,మైనార్టీ సెల్ నాయకులు జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# స్టూడెంట్ వాయిస్ పేరుతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేక కార్యక్రమాలు

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

**ప్రభాతవార్త గాంధీ చౌక్ జూన్ 20:**

ఏఐసీసీ ఆదేశానుసారం, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు స్టూడెంట్ వాయిస్ పేరుతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేక కార్యక్రమంలో నిర్వహిస్తామని శనివారం నాడు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలియజేశారు. ముఖ్యంగా నీట్ పేపర్ లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని లీకేజీ బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వారి వల్ల లక్షల మంది విద్యార్థులు ఎన్నో కష్టనష్టాలు పడి పరీక్ష రాసిన తర్వాత పేపర్ రద్దు కావడం వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురి అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణపై ఎన్నో అపోహలు ప్రజల్లో ఉన్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వం కుటిల రాజకీయ చతురతకు నిదర్శనం అని అన్నారు. అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతల స్వీకరించిన తర్వాత మన అమ్మానికి మొట్టమొదటిసారి విచ్చేయుచున్న సందర్భంగా స్వాగతం పలకాలని జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సమావేశం 22. 6. 2026న సాయంత్రం మూడు గంటలకు ఖమ్మం లోని సప్తపది ఫంక్షన్ హాల్ లో



నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మన ప్రజా పాలన పై ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని భవిష్యత్తులో మహిళా శ్రేయస్సు కొరకు మరెన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్నారని అట్టి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించడానికి జిల్లాలోని నలుమూలల నుండి మహిళలు కాంగ్రెస్ నాయకులు ప్రస్తుత మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మహిళా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుధా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఆ ర్టి ఏ మెంబర్ గజ్జల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘం అధ్యక్షులు కొత్త సీతారాములు, సయ్యద్ గౌస్, పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని కుమార్, కాంగ్రెస్ కమిటీ సభ్యులు బానోతు వినోద, రేఖ, భార్గవి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన శాస్తి చెప్పాలి..

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్**

**నూతనకల్ జూన్ 20 ప్రభాతవార్త :**

తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన వానకాలం ధాన్యం కొనుగోలులో మాటమార్చి మేం పండిన పంటనంత కొనుగోలు చెయ్యం అని క్యాబినెట్ లో తీర్మానం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోనీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలముందు మాయమాటలు చెప్పి గ్రామీణ రైతాంగం ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోజు మాటమార్చి మేం ధాన్యం కొనుగోలు చేయమని అనడం విడ్డురంగా ఉందని అన్నారు.ఆనాడు కెసిఆర్ కేంద్రం ఒడ్లు కొనడంలేదని చెప్పినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఇప్పటి ముఖ్యమంత్రి రేవంతరెడ్డి కేంద్రం కొనకపోతే మీరెందుకు కోనరని ప్రశ్నించారని,ఆ విషయాన్ని మరచి ఇప్పుడు ఎలా మాట్లాడుతున్నారని అన్నారు. ఈరోజు కేంద్రం కొనమంటే కొంటాము లేదంటే మొత్తం కొనలేమని ఎలా చెపుతున్నారని ప్రశ్నించ్చారు. అధికారం రావడానికి ఒకమాట వచ్చాక మరొక మాట మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వానకాలంలో పండిన పంటను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.లేనియెడల రైతంగాన్ని సమీకరించి పోరాడతామని హెచ్చరిక చేస్తున్నామని,పంటకు కావాల్సి న యూరియాను యాప్ పేరుతో ఇస్తూ రైతాంగాన్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.కావాల్సి నంత యూరియా అందించడంలో విఫలం అవ్వడమే కాకుండా యాప్ పేరుతో ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, యాప్ లో బుక్ చేసినప్పటికి షాపు యజమానులు ఎక్కువ ధరలకు అమ్మిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రెండున్నారేండ్ల కాంగ్రెస్ పాలనలో రైతులను అరిగోస పెడుతున్నారని పేర్కొన్నారు. కెసిఆర్ పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్రతికిన రైతులు కన్నమ్మ కష్టాలు పడుతున్నారని,రైతంగానికి. ప్రజలకు. మహిళలకు,నిరుద్యోగ యువకులకు.మేధావి వర్గాలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అబద్దాలా కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని అన్నారు.

# చాట్ల వనజ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**- బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం**

**గుండాల, జూన్ 20 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని శంబునిగూడెం గ్రామ పంచాయతీ కేంద్రానికి చెందిచాట్ల వనజ మరణించిన విషయం విధితమే. కాగా శనివారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అలాగే ఈ ఘటనపై ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి బాధిత కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే కోటాలో బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తామని వెల్లడించారు.చాట్ల వనజ మరణానికి సంబంధించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుని సంబంధిత వైద్యాధికారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే విచారణ కమిటీ ద్వారా జరిగిన విషయం మొత్తం ఆరా తీసి ఇందులో ఎవరి తప్పు ఉన్న క్షమించేది లేదని నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే తనకు ముఖ్యం అని పేర్కొన్నారు. అలాగే శిశు సంరక్షణ చైర్మన్, రాష్ట్ర వైద్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీరా ను కలిసి పినపాక నియోజకవర్గం లో గుండాల మండలం అతి వెనుకబడిన ప్రాంతం అని ఇక్కడి పి హెచ్ సి లో సిబ్బంది కొరత గురించి వారు అధికారం లోకి రాగానే 108 వాహనం అందుబాటులోకి తెచ్చిన అది లేకపోవడం గురించి వివరించి వెంటనే ఈ పీ హెచ్ సి అభివృద్ధి పరచాలని, అలాగే ఇద్దరు ఎంబీబీఎస్ లతో పాటు ఒక గైనకాలజిస్ట్ కేటాయించాలని కోరారు. అలాగే 30 పడకల హాస్పిటల్ గా మార్చి సరైన సదుపాయాలు కల్పించాలని అన్నారు. అనంతరం స్థానిక గురుకుల కళాశాలలో విద్యా ప్రమాణాలు పెంచటం కోసం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంగీత, ఎంపీడీవో బాలరాజు, వివిధ శాఖల అధికారులు సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ పొంబోయిన ముత్తయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్ కె ఖధీర్, ఏఎంసి డైరెక్టర్ ఊకె బుచ్చయ్య , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దార అశోక్, మండల నాయకులు వాంకుడోత్ బీకోజీ, ఎస్ కె అబ్దుల్ నభి, కాసీం, వాజీద్ పాషా, ఇస్రార్, బొంగు చంద్రశేఖర్, మండలోజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

